www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
01.08.2024
సంపుటి:2 సంచిక:288

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## ప్రధాని మోడీపై ప్రివిలేజ్ మోషన్



- అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలకు కితాబివ్వడమే కారణం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు మంగళవారం సభలో తీవ్ర దుమారం రేపాయి. కాగా అతడి మాటలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ ప్రధానిపై ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెట్టారు. మంగళవారం సభలో కులగణనపై రాహుల్ మాట్లాడుతుండగా అనురాగ్ ఠాకూర్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. అనంతరం అనురాగ్ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లుగా సభాధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ ప్రకటించారు. కాగా అనురాగ్ ఠాకూర్ ప్రసంగానికి ప్రధాని మోదీ కితాబునిచ్చారు. తప్పనిసరిగా వినాల్సిన ప్రసంగం అంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఇండియా కూటమి మురికి రాజకీయాలను బహిర్గతం చేస్తూ, వాస్తవాలను, హాస్యాన్ని కలగలిపి అనురాగ్ మాట్లాడారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చరణ్‌జిత్ లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు చేసిన ఫిర్యాదులో, లోక్‌సభలో భాజపా ఎంపీ చేసిన వ్యాఖ్యలను అభ్యంతరకరంగా గుర్తించి సభాపతి తొలగిస్తే ప్రధాని ఆ ప్రసంగాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని పేర్కొన్నారు.

# సబితక్క రగడ

## అట్టుడికిన అసెంబ్లీ





- తొలుత కేటీఆర్ వర్సెస్ రేవంత్ .. ఆ తర్వాత సబిత ప్రస్తావన
- మహిళా ఎమ్మెల్యేను టార్గెట్ చేసిన ముఖ్యమంత్రి
- ఏ మొహం పెట్టుకొని మాట్లాడుతున్నారంటూ భట్టి కామెంట్
- కన్నీటి పర్యంతమైన సబితా ఇంద్రారెడ్డి
- వెల్ లోకి దూసుకొచ్చిన బీఆర్ఎస్ సభ్యులు
- వారించిన స్పీకర్ గడ్డం ప్రసాద్
- విపక్ష సభ్యులకు తాను సమయం ఇచ్చానంటూ ప్రకటన

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ కాకా రేపాయి. కేటీఆర్‌కు సబితా ఇంద్రారెడ్డి ప్రాంప్టింగ్ చేస్తుంటే రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. వెనుక నుంచి మాటలు చెప్పే అక్కలను నమ్మితే కష్టమని రేవంత్ అన్నారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. పద్దులపై చర్చల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ... హామీలు అమలు చేయకపోతే కచ్చితంగా తెలంగాణ ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. తన ప్రసంగం ముగింపు టైంలో కళాజీ వ్యాఖ్యలను గుర్తు చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... ప్రతిపక్షాలు సభకే రావడం లేదని ఇంకా తాము చేస్తున్న అభివృద్ధి పనులకు ఎక్కడ వస్తారని ఎద్దేవా చేశారు. ఇంతలో సబితా ఇంద్రారెడ్డి ఏదో కామెంట్ చేస్తే... " వెనకాల ఉంటే అక్కలు ఇక్కడ ఉండి చెప్పి చెప్పి ముంచే అక్కడకు తేలారని ఆ అక్కల మాటలు విన్నారనుకో... జూబ్లీ బస్టాండ్‌లో కూర్చోవాల్సి వస్తుందని విమర్శించారు. మైనార్టీకి మంత్రిపదవి ఇవ్వలేదన్న కేటీఆర్ మొదటి విడత బీఆర్ఎస్ పాలనలో ఒక్క మహిళకి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఆందోళన చేపట్టింది. సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్పీకర్ పోడియంను చుట్టుముట్టారు. స్పీకర్ పదే పదే ఇది మంచి పద్దతి కాదని చెబుతున్నప్పటికీ బీఆర్ఎస్ సభ్యులు వినిపించుకోలేదు. ఇంతలో మంత్రి శ్రీధర్ బాబు కలుగుజేసుకొని... ఎవరి పేర్లు చెప్పకుండానే కామెంట్స్ చేశారని వెనుకాల ఉన్న వాళ్లు అంటే సభ బయట కూడా ఉండేవాళ్లు కూడా కావచ్చని అన్నారు. అనవసరంగా మహిళా సభ్యులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రేపు పేపర్లలో పడాలనే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.
తర్వాత మాట్లాడిన సీతక్క... గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు ఓ వినతి పత్రం ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయించిన వారిపై వేటు వేసేలా చేయాలని అందులో విజ్ఞప్తి చేశారు. ఆ వినతి పత్రాన్ని అప్పట్లో కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే ద్వారా ఇప్పించారని సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. రేవంత్ రెడ్డితో మేము ఉన్నామని చెప్పి మోసం చేశారనే బాధతోనే అలా మాట్లాడారని అన్నారు. అందుకే కేటీఆర్‌కు సూచనలు చేశారని తెలిపారు. ఎమ్మెల్యేలను జాయిన్ చేసుకున్నప్పుడు వాళ్ల గొప్ప... అదే ఇప్పుడు జరిగితే తప్పా అని ప్రశ్నించారు సీతక్క. కాంగ్రెస్‌లో మంత్రిపదవులు అనుభవించి... ఆ పార్టీ విధివిధానాలు తెలిసి

..మిగతా 2 లో

### అసెంబ్లీ నుంచి పారిపోయారు

అసెంబ్లీ నుంచి దొంగలా రేవంత్ రెడ్డి పారిపోయారు. భట్టి మాటలు బాధకలిగించాయని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మా కర్మకాలి అసెంబ్లీకి వచ్చామని కంటతడి పెట్టుకున్న సబితారెడ్డి. పార్టీ మారారని అనే హక్కు మీకు లేదన్నారు. మేం ఎలాంటి తప్పు చేయలేదని సబిత స్పష్టం చేశారు. మేము పార్టీ మారలేదు.. పార్టీ నుంచి బయటకు మెడ పట్టి గెంటేశారు. మా కుటుంబానికి ఓ చరిత్ర ఉంది. ఎన్టీఆర్ ను పక్కకు దించేసినప్పుడు ఇంద్రారెడ్డి.. 2014లో టికెట్ ఇవ్వకపోయినా నేను పార్టీకి పనిచేశానన్నారు. నన్ను రాజకీయాల్లోకి రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చారు. మహిళలను మహానేత రాజశేఖర్ రెడ్డి ప్రోత్సహించారు. కానీ ఈ రోజు సభలో మహిళలను కనీసం మాట్లాడనివ్వడం లేదు. ముఖ్యమంత్రి సీటు రేవంత్ రెడ్డి సొంతం కాదు.. నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన పదవి అన్నారు.



### సీఎంగా రేవంత్ అన్ ఫీట్

- ఆడపడుచులకు సీఎం క్షమాపణలు చెప్పాలి
- నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపు
- మాజీ మంత్రి కేటీఆర్


2 లో



### రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదు

2 లో

- సీఎం భేషరతుగా క్షమాపణ చెప్పాలి
- మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి



## కీచకుడికి మరణదండన

- అత్యాచారం కేసులో నిందితుడికి ఉరిశిక్ష
- రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పు
- రంగారెడ్డి కోర్టు తీర్పు సబబేనన్న హై కోర్టు

..మిగతా 2 లో



## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

- ప్రమాణ స్వీకారం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బుధవారం ప్రమాణం చేశారు. రాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,

..మిగతా 2 లో

# మోసం అనే పదానికి పర్యాయపదం సబితక్క

## ఈ విషయం భట్టి అన్న క్లీయర్ గా చెప్పారు



- నన్ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి.. ఆమె బీఆర్ఎస్ కు జంప్ అయ్యింది
- ఇది మోసం కాదా.. సబితక్క తరఫున హరీశ్, కేటీఆర్ ఎందుకు కొట్లాడతలేరు
- కేసీఆర్ ఇంకా అహంకార ధోరణిలోనే ఉన్నారు
- అసెంబ్లీలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నాం
- విపక్ష సభ్యులకు గంటల తరబడి మాట్లాడే చాన్స్ ఇస్తున్నాం
- అసెంబ్లీ ఆవరణలో చిట్ చాట్ గా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
బుధవారం (జూలై 31) నాడు తెలంగాణ అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ బయట మీడియాతో చిట్ చాట్ చేశారు. మోసం అనే పదానికి ప్రత్యామ్నాయంగా సబితక్క అని భట్టి క్లియర్ గా చెప్పారని అన్నారు. దానికి మించిన సమాధానం ఏముంటుందని మాట్లాడారు. సునీత లక్ష్మారెడ్డి కోసం ప్రచారం చేస్తే తనపై గతంలో రెండు కేసులు నమోదు అయ్యాయని గుర్తు చేసుకున్నారు. కౌడిపల్లి, నర్సాపూర్ లో తనపై రెండు కేసులు ఉన్నాయని.. ఆ కేసుల చుట్టూ ఇంకా తిరుగుతున్నాని రేవంత్ రెడ్డి అన్నారు. కానీ, సునీత అక్క బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి మహిళా కమిషన్ చైర్ పర్సన్ పదవి పొందారని.. తనపై కేసులు మాత్రం అలాగే ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లినందున వాళ్లపై మాత్రం

..మిగతా 2 లో



## ఎన్నికల ముందు ఏకకాలంలో మాఫీ అన్నారు


- ఇప్పుడు దశలవారీగా అంటున్నారు
- పైగా ప్రచారానికి రూ.కోట్లు వృథా చేస్తున్నారు
- రుణమాఫీ అవ్వని రైతులంతా రేవంత్ కు లెటర్ రాయండి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఏకకాలంలో రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చాక దశలవారీగా మాఫీ చేస్తామని, ఒకటో దశ, రెండో దశచ, మూడో దశ అంటూ చెబుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అయినా ఇంతవరకు ఏ దశలో కూడా

..మిగతా 2 లో

## కవితక్కది పాత కథే..

- మళ్లీ బెయిల్ నిరాకరణ
- ఆగస్ట్ 9 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు
- కేజ్రీవాల్, మనీశ్ సిసోడియాలకు కూడా..
- ఆగస్ట్ 13 వరకు కస్టడీ పొడిగింపు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. రాస్ అవెన్యూ కోర్టులో ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరోసారి పొడిగించారు. ఆగస్టు 9 వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.ఇదే కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్‌సిసోడియాలకు కూడా కోర్టు జ్యుడీషియల్ కస్టడీ పొడగించింది. తదుపరి విచారణ ఆగస్టు 9కి వాయిదా వేసింది. గడువు ముగియడంతో ఈ ముగ్గురిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. మరోవైపు ఈడీ కేసు ఎమ్మెల్సీ కవితకు షాకిచ్చింది. ఈడీ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు పొడిగించింది. కోర్టు నిర్ణయంపై బీఆర్ఎస్ వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎమ్మెల్సీ కవితను ఈ ఏడాది మార్చి 16న ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా ఎమ్మెల్సీ కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఈడీ కేసులో నేటితో కవిత జ్యుడిషియల్

..మిగతా 2 లో

## కేరళను ముందే హెచ్చరించాం

- అయినా వాళ్లు పట్టించుకోలేదు
- కేరళపై కేంద్రహోంమంత్రి అమిత్ షా ఆగ్రహం

..మిగతా 3 లో

## విపత్తువేళ నిందలేస్తారా?

- ఐఎండీ జారీ చేసింది ఆరెంజ్ అలర్ట్ మాత్రమే
- ఆ ప్రాంతానికి రెడ్ అలర్ట్ జారీ చేయలేదు
- నిందలు కాదు సాయం చేయండి
- అమిత్ షాకు పినరయి విజయన్ స్ట్రాంగ్ కౌంటర్



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
భారీ వర్షాల నేపథ్యంలో వయనాడ్‌లో భారీ వైపరీత్యం ముంచుకొస్తుందని కేరళ రాష్ట్రాన్ని జులై 23నే హెచ్చరించామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం పార్లమెంట్ లో పేర్కొనడంపై కేరళ సీఎం పినరయి విజయన్ స్పందించారు. ఇది పరస్పర నిందారోపణలకు సమయం కాదని స్పష్టం చేశారు. తాము ముందే హెచ్చరించినా కేరళ తగిన విధంగా స్పందించి అప్రమత్తం కాలేదని అమిత్ షా పార్లమెంట్ లో పేర్కొనడాన్ని ఉద్దేశించి విజయన్ ఈ వ్యాఖ్యలు చేశారు. కొండచరియలు విరిగిపడే ముందు ఐఎండీ కేవలం జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ మాత్రమే జారీ చేసిందని విజయన్ గుర్తుచేశారు.
ఐఎండీ అంచనాలకు మించి వయనాడ్‌లో 500మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. వాస్తవంగా అంతకుమించే వర్షాలు కురిశాయని సీఎం తెలిపారు. ఇది ఐఎండీ ముందస్తు హెచ్చరికల కంటే చాలా అధికమని చెప్పారు. వైపరీత్యానికి ముందు ఈ ప్రాంతం ఎన్నడూ రెడ్ అలర్ట్‌లో లేదని పేర్కొన్నారు. ఈ ఘటన జరిగిన అనంతరం ఉదయం ఆరు గంటలకు రెడ్ అలర్ట్ జారీ చేశారని తెలిపారు. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో కొండచరియలు

..మిగతా 3 లో



# సీఎంగా రేవంత్ రెడ్డి అన్ ఫిట్

- ఆడపడుచులకు సీఎం క్షమాపణలు చెప్పాలి
- తెలంగాణ సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలి
- నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపు
- మాజీ మంత్రి కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యులపై అకారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు పారేసుకున్నారని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం జరిగింది. పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ నేతలు ఘాటు విమర్శలు చేశారు. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా స్పందించారు. అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని సీఎం నికృష్టంగా మాట్లాడారని మండిపడ్డారు. మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లడటం శోచనీయమన్నారు. ఈ ముఖ్యమంత్రి అన్ఫిట్ ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు.

నోరు జారితే ఎవరైనా వెనక్కి తీసుకుంటారని కానీ రేవంత్ ఆడబిడ్డలను అవమానించారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుందని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడామని అభ్యంతరం చెప్తే వెంటనే మార్చుకున్నామన్న ఆయన, అది కేసీఆర్ నేర్పించిన సంస్కారం అన్నారు. అసెంబ్లీలో జరిగిన అవమానం మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగినట్లు అని మాజీ మంత్రి అన్నారు. ఇకనైన ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడిన ముఖ్యమంత్రి, చివరకు సమాధానం చెప్పలేక పారిపోయారని ఎద్దేవా చేశారు.

**నేడు బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త నిరసనలు**

ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా నేడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనానికి భారత రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా, ఇద్దరు సీనియర్ మహిళా సభ్యులపై అహంకారంతో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరి మనసులను నొప్పించాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం, అహంకారంతో రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# సబితక్క రగడ



మొదటిపేజీ తరువాయి

కూడా ఇప్పుడు విమర్శలు చేస్తుంటే చప్పట్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ఒక పార్టీలో ఉన్న తాము మంచీ, చెడుకు తమదే బాధ్యతగా ఒప్పుకున్నామని అన్నారు.

ఇంతలో బీఆర్ఎస్ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి సభాపతి మాట్లాడే అవకాశం ఇచ్చారు. ఆమె మాట్లాడుతు.... తనను టార్గెట్ ఎందుకు చేసుకున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఏ పార్టీ నుంచి వచ్చారని ప్రశ్నించారు. అక్కా అక్కా అంటూనే తనను ఎందుకు టార్గెట్ చేసుకున్నారో అర్థం కావడం లేదన్నారు. ఎంతో ప్రేమతో తాను అప్పుడు కాంగ్రెస్‌లోకి ఆహ్వానించామని అన్నారు. కచ్చితంగా మంచి ఉన్నత పదవులకు వెళ్తావని ఆశీర్వదించానని అన్నారు. అలాంటి నాపై ఎందుకు కక్ష తీర్చుకుంటున్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిని ఏం ముంచామని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఆశాకిరణం అవుతావని ఆహ్వానించామో లేదో గుండెలపై చేయి వేసుకొని చెప్పాలన్నారు. అనంతరం మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.... సబితా ఇంద్రారెడ్డి తమ వ్యక్తిగత సంభాషణలు బయట పెట్టారని దానికి కొనసాగింపుగా తాను కూడా కొన్ని విషయాలు వెల్లడిస్తారనని చెప్పారు. పార్టీకీ, తనకు భవిష్యత్ ఉంటుందని ఆమె చెప్పారని... దాని తర్వాత జరిగిన ఘటనలు కూడా వివరించాల్సి ఉందన్నారు. తాను కొడంగల్‌లో ఓడిపోయిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయామని కాంగ్రెస్ అధినాయకత్వం చెప్పింది. దీంతో సబితా ఇంద్రారెడ్డి తనతో మాట్లాడుతూ మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయాలని సూచించారు. ఆ తర్వాత అధిష్ఠానం టికెట్ ఇచ్చిన తర్వాత సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. తమ్ముడిగా నన్ను పిలిచి ఎంపీగా పోటీ చేయమని చెప్పి... కేసీఆర్ మాయమాటలకు పడిపోయి కాంగ్రెస్‌కు ద్రోహం చేసి మంత్రి పదవి కోసం వెళ్లిపోయారు అన్నారు. అది గుర్తుపెట్టుకొని వారి మాటలు నమ్మొద్దని కేటీఆర్‌కు చెప్పాను అన్నారు. ఇది నిజమా కాదా అనేది సబితా ఇంద్రారెడ్డి చెప్పాలని సవాల్ చేశారు. ఆమె పేరు తీసుకోకపోయినా ఆమెకు మాట్లాడే అవకాశం ఇచ్చారు అన్నారు.

శాసన సభా సమావేశాలు వాడి వేడిగా జరుగుతున్నాయి. అసెంబ్లీలో బడ్జెట్పై చర్చ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. పార్టీ ఫిరాయింపులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్లోకి వెళ్లిన సబితా ఇంద్రారెడ్డితో పార్టీ ఫిరాయింపులపై గవర్నర్కు ఫిర్యాదు ఇప్పించారని సీతక్క ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు రాజీనామా చేయించి ఎమ్మెల్యేలను చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. అనంతరం మంత్రి సీతక్క వ్యాఖ్యలపై సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. తనను ఎందుకు టార్గెట్ చేశారో అర్థం కావడం లేదంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడు తాను సంతోషంగా ఆహ్వానించానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఆశాకిరణం అవుతావని చెప్పానని, సీఎం అవుతావని కూడా చెప్పానని సబిత గుర్తు చేశారు. రేవంత్ సీఎం అవుతావని చెప్పి మరీ గతంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించానని పేర్కొన్నారు. అయినా తనపై ఆయన ఎందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడంలేదన్నారు.

**తమ్ముడిని మోసం చేశారు**

తర్వాత సబితా ఇంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఆమె తనను పార్టీలోకి ఆహ్వానించిన మాట వాస్తవమేనన్నారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య జరిగిన వ్యక్తిగత సంభాషణలను అసెంబ్లీలో ప్రస్తావించారు. 2019ఎన్నికల సమయంలో తనను మల్కాజిగిరిలో పోటీచేయాలని కాంగ్రెస్ పార్టీ కోరిందని.. ఆ సమయంలో తనకు అండగా ఉంటానని సబిత మాట ఇచ్చినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ తనను అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే ఆమె బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారంటూ ఎద్దేవా చేశారు. అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి బీఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి తీసుకున్నారని అన్నారు. తమ్ముడిగా తనను మోసం చేశారని రేవంత్ విమర్శించారు.రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు సభలో ఆందోళన చేపట్టారు. అధికార పార్టీ నేతల వ్యాఖ్యలతో స్పీకర్ పోడియం ముందు బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**అక్కలు అందరి క్షేమం కోరతారు**

అనంతరం సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏం జరిగిందో ప్రజలందరూ చూశారని పేర్కొన్నారు. సీఎం అలా ఎందుకు మాట్లాడారో తమకు అర్థం కాలేదంటూ తెలిపారు. కేటీఆర్ ప్రతి అంశాన్ని కూలంకషంగా వివరించే ప్రయత్నం చేశారని, కేటీఆర్ ప్రసంగం నుంచి దృష్టి మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారంటూ ఆమె ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదన్నారు. అక్కలను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండ్ అవుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అక్కలు ఎప్పుడైనా అందరి క్షేమాన్ని కోరుకుంటారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సీఎం పీఠంపై చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డిని చూశాను. మీ వెనకున్న అక్కలే మమ్మల్ని ముంచారని సీఎం అన్నారు. మిమ్మల్ని కూడా ముంచుతారని కేటీఆర్‌తో సీఎం వ్యాఖ్యానించారు. ఆ రోజు సోనియాగాంధీతో మొదలు ఈరోజు సబిత వరకు అందరిపై నోటికి ఏదొస్తే అది సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి రాకముందే ఆ పార్టీకి మేం సేవలందించాం. మహిళలపై గౌరవం లేదు.. ఏం మాట్లాడాలో.. ఏం మాట్లాడవద్దో రేవంత్ రెడ్డికి ఆలోచన లేదంటూ విమర్శించారు.

# మోసం అనే పదానికి పర్యాయపదం సబితక్క

మొదటిపేజీ తరువాయి



కేసులు మాఫీ అయ్యాయని చెప్పారు.

2014లో సబితా ఇంద్రారెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ ఇవ్వలేదు. 2018లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు ఆమెకు టికెట్ ఇచ్చారు. కానీ, ఆ తర్వాత నన్ను కాంగ్రెస్ లో చేర్చి సబిత అక్క బీఆర్ఎస్ లోకి వెళ్లింది. తమ్ముడినైన నన్ను ఒంటరిని చేసి అక్క అన్యాయం చేసింది. నేను నా పొలిటికల్ అనుభవాలు మాత్రమే చెప్పాను. బాధ్యత తీసుకుంటానని చెప్పి నాకు టికెట్ ప్రకటించగానే సబిత అక్క బీఆర్ఎస్ లోకి వెళ్లింది. మరి ఇప్పుడు అక్కలకు అన్యాయం జరిగితే కేసీఆర్, హరీశ్ రావు ఎందుకు రాలేదు.

సబితక్క ఆవేదన చూసి అయినా కేసీఆర్, హరీశ్ రావు సభకు రావాలి కదా? ఈ సభ చాలా ప్రజాస్వామ్య బద్ధంగా ఉంది. మాజీ సీఎం కేసీఆర్ కు అస్సలు బాధ్యత లేదు. అధికారం ఉంటే సభకు వస్తానంటారు... లేదంటే రానని కేసీఆర్ అంటున్నారు. మరి కేటీఆర్, హరీశ్ రావు అసెంబ్లీలో సరిపోతారనుకుంటే.. కేసీఆర్ ఫ్లోర్ లీడర్ గా ఎందుకు? ఆయన్ను తొలగించవచ్చు కదా?

మేం బీఆర్ఎస్ నేతలకు కావాల్సినంత సమయం ఇచ్చాం. అయినా తమకు మాట్లాడేందుకు సమయం ఇవ్వలేదని వారు నిరసన చేస్తున్నారు. హరీశ్ రావు గంటకు పైనే మాట్లాడారు. కేటీఆర్ కు కూడా మాట్లాడేందుకు చాలా సమయం ఇచ్చాం. ఇంత సమయాన్ని వారు కూడా మేం ప్రతిపక్షంలో ఉండగా మాకు ఇవ్వలేదు. ప్రభుత్వం అన్ని రకాల చర్చలకు రెడీగా ఉంది. చర్చకు ఇవ్వాల్సినంత సమయం ఎప్పుడో ఇచ్చాం. భవిష్యత్తులో శాసనసభ సభ్యత్వాలు కూడా రద్దు అవ్వొచ్చు. మా సంపత్, వెంకట్ రెడ్డిల సభ్యత్వం రద్దు కాలేదా? ఇంకా గతంలో నన్ను సభకే రానివ్వలేదు'' అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదు

- సోనియా మొదలు తన వరకు అందరిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిండు
- సభలో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు
- సీఎం భేషరతుగా క్షమాపణ చెప్పాలి
- మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

శాసన సభలో ఏం జరిగిందో ప్రజలందరూ చూశారని, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో కేటీఆర్ ప్రతి అంశాన్ని కూలంకషంగా వివరించే ప్రయత్నం చేశారని, కేటీఆర్ ప్రసంగం నుంచి దృష్టి మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదని, సోనియా మొదలు సబిత వరకు అందరిపై సీఎం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కలను నమ్ముకుంటే ముంచుతారని, జూబ్లీ బస్టాండ్ అవుతుందని సీఎం రేవంత్ అసెంబ్లీలో వ్యాఖ్యానించారని సబిత వాపోయారు. రేవంత్ కాంగ్రెస్‌లోకి రాకముందే హస్తం పార్టీకి తాము సేవలందించామని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. భుజాన జెండా వేసుకుని కాంగ్రెస్ కోసం కష్టపడ్డామని, కాంగ్రెస్ అధికారంలోకి రావాలని తాను, సునీత కోరుకున్నట్లు ఆమె తెలిపారు. తాను, సునీత పార్టీకి మోసం చేశామని రేవంత్ మాట్లాడారని, రేవంత్‌ను కాంగ్రెస్‌లోకి రావాలని కోరడమే తాను చేసిన తప్పని ఆమె తెలిపారు. ఆడబిడ్డలు క్షేమం కోరుకుంటారు, నమ్మినవారికి ప్రాణం ఇస్తారని మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం జరిగిన అవమానం సునీత, సబితకు మాత్రమే కాదని, సభలో జరిగిన దానిపై ప్రతి ఇంట్లోని ఆడపిల్లలు ఆలోచిస్తున్నారని ఆమె తెలిపారు. 24 ఏళ్ల నుంచి తాను అసెంబ్లీకి వస్తున్నానని, సీఎం పీఠంపై చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, కేసీఆర్‌ను చూశానన్నారు. సీఎం పీఠంపై రేవంత్‌రెడ్డిని కూడా చూస్తున్నానని, నిండు సభలో మహిళలపై మాట్లాడి సీఎం పీఠాన్నే రేవంత్‌రెడ్డి అగౌరపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సీఎం, డిప్యూటీ సీఎం మాటలు మహిళలను గాయపరుస్తున్నాయని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చేసిన తప్పునకు రాష్ట్ర మహిళలందరికీ సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రాష్ట్ర మహిళలను అగౌరవపరిచేలా మాట్లాడారని, చేసిన తప్పునకు క్షమాపణ చెబుతారనుకున్నామన్నారు. పార్టీ మారారని అంటున్నవాళ్లు ఏ పార్టీ నుంచి వచ్చారో ఆలోచించుకోవాలని ఆమె తెలిపారు.మహిళలైన తనను, సబిత, డీ.కే.అరుణను పార్టీ నుంచి పంపించింది మీరు కాదా? అని సునీత లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. నిండు సభలో ఆరోజు ద్రౌపదికి అవమానం జరిగిందని, ఈ సభలో రాష్ట్రంలోకి మాతో పాటు మహిళలందరినీ అవమానపరిచినట్లుగా భావిస్తున్నామన్నారు. ఈరోజు కాంగ్రెస్‌లో మహిళలకు గౌరవం లేదని, కాంగ్రెస్ పార్టీని తాము మోసం చేశామని సీతక్క అంటున్నారని, సీతక్క ఏ పార్టీ నుంచి వచ్చిందని తాము అడుగుతున్నట్లు పేర్కొన్నారు.



# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పలువురు కిషన్‌రెడ్డి సహా మంత్రులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

ఇదిలా ఉండగా.. గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేసిన జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వారు కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు. ఈ క్రమంలో ఆయనకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు గవర్నర్ పదవిని కట్టబెట్టింది.

# ఎన్నికల ముందు ఏకకాలంలో మాఫీ అన్నారు


మొదటిపేజీ తరువాయి



పూర్తిస్థాయిలో అమలుకాలేదని రైతులు చెబుతున్నారన్నారు. లక్షలాది మంది రైతులు రుణాలు మాఫీ కాక ఆందోళనతో ఉన్నారన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన రైతులకు అండగా నిలిచేలా, ప్రశ్నిస్తున్న తెలంగాణ పేరిట వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. అనంతరం హెల్ప్ లైన్ నంబర్8886 100 097 ను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ మాత్రం రూ.కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేస్తోందని, అంతకాకుండా వేలాది లీటర్ల పాలు క్షీరాభిషేకాలకు వృథా చేస్తోందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులంతా సీఎం రేవంత్ కి లేఖ రాయాలని, ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి కూడా ఒక కాపీ పంపించాలని కోరారు. మాట ఇచ్చి మోసం చేయడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అని, మోసం చేయడం కాంగ్రెస్ నైజమని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం కూడా ఇలాగే మోసం చేసిందని, ఫలితం అనుభవిస్తోందని ఎద్దేవాచేశారు. ఏదో కంటి తుడుపుగా, నామమాత్రంగా రైతు రుణమాఫీ అమలు చేస్తున్నారంటూ ఫైరయ్యారు. బెల్టు షాపులు బంద్ చేస్తామని చెప్పిన రేవంత్.. వాటిని పెంచి మద్యం అమ్మకాలు పెంచుతున్నారని విమర్శలు చేశారు. రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ తో భూముల కోల్పోయిన రైతుల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పారుని, మాటలు కోటలు దాటుతున్నా.., చేతలు మాత్రం సెక్రటేరియట్ దాటడం లేదని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామని చెప్పి.. ఇంతవరకు చేయలేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం, భూముల అమ్మకాలతోనే ఆదాయం పెంచుకోవాలని చూస్తోంది తప్పితే.. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం గురించి ఏమాత్రం ఆలోచించడం లేదని మండిపడ్డారు. రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించి, గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాల ద్వారా రైతుల సమస్యలు తెలుసుకుంటామని, రైతులకు న్యాయం జరిగేలా అండగా నిలబడుతామని రైతులకు భరోసా కల్పించారు.

# కీచకుడికి మరణదండన

- అత్యాచారం కేసులో నిందితుడికి ఉరిశిక్ష
- రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పు
- రంగారెడ్డి కోర్టు తీర్పు సబబేనన్న హైకోర్టు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రంగారెడ్డి జిల్లా నార్సింగి పీఎస్ పరిధిలో జరిగిన అత్యాచారం, హత్య కేసులో రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. మూడేళ్ల కిందట రంగారెడ్డి కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ దినేష్ కుమార్ అనే నిందితుడికి హైకోర్టు ఉరిశిక్షణు ఖరారు చేస్తూ తీర్పును ఇచ్చింది. వాస్తవానికి 2017లో నార్సింగి ఠాణా పరిధిలో నాలుగున్నరేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి, హత్య కేసులో 2021లో రంగారెడ్డి కోర్టు ఈ కేసులో నిందితుడైన దినేష్ కుమార్‌ను దోషిగా తేలుస్తూ ఉరిశిక్షను ఖరారు చేసింది. అయితే, నిందితుడు కోర్టు తీర్పును హైకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు కేసును విచారించిన హైకోర్టు.. దినేష్‌కు విధించిన ఉరిశిక్ష సబబేనంటూ బుధవారం తీర్పును ఇచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసు వివరాల్లోకి వెళిత.. అల్కాపురి టౌన్‌షిప్‌లోని ఆర్యమిత్ర కార్మిక శిబిరంలో ఒడిశాకు చెందిన భార్యభర్తలు పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. మధ్య ప్రదేశ్ బాలాఘాట్ జిల్లాకు చెందిన దినేష్ అనే వ్యక్తి అక్కడే సెంట్రింగ్ పని చేసుకుంటూ ఉండేవాడు. ఒడిశా దంపతులతో చనువుగా ఉండేవాడు. ఈ క్రమంలోనే 2021, డిసెంబర్ 12న ఇంటి ఎదుట ఆడుకుంటున్న ఆ దంపతుల కూతురుకు చాకెట్ల ఆశ చూపించి నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లాడు. ఆ తర్వాత బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని అందరికీ చెబుతుందనే భయంతో అక్కడే బండరాయితో మోదీ హత్య చేశాడు. చిన్నారి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఇంటి చుట్టుపక్కలతో పాటు పరిసర ప్రాంతాల్లో వెతికారు.

ఆ తర్వాత పోలీసులను ఆశ్రయించారు. ఆ తర్వాత పోలీసుల విచారణలో చివరిసారిగా బాలిక దినేష్‌తో కనిపించిందని తేలింది. ఆ తర్వాత పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా.. నేరాన్ని అంగీకరించాడు. దాంతో అతడిపై లైంగిక దాడి, హత్యతో పాటు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. కేసులో అన్ని సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో అభియోగపత్రాలను రంగారెడ్డి కోర్టుకు సమర్పించారు. నేరస్థుడికి ఉరి శిక్ష విధించాలని అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడికి ఉరిశిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. కోర్టు తీర్పును హైకోర్టు సవాల్ చేయగా.. దిగువ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఉరిశిక్షను ఖరారు చేసింది.



# కవితక్కది పాత కథే..

మొదటిపేజీ తరువాయి

రిమాండ్ ముగియనుంది. దీంతో అధికారులు వర్చువల్‌గా ఆమెను కోర్టులో హాజరు పర్చారు. కేసు విచారణ కీలక దశలో ఉందని... ఈ సమయంలో కవిత కస్టడీని పొడగించాలని ఈడీ తరుపు లాయర్లు కోర్టుకు విన్నవించారు. ఈడీ వాదనలతో ఏకీభవించిన కోర్టు కవితకు మరో రెండు వారాల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ఇది ఇలా ఉంటే.. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తును సీబీఐ దర్యాప్తు పూర్తి చేసింది. సోమవారం కేజ్రీవాల్‌తో పాటు ఇతరులపై తన తుది ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, తెలంగాణ ఎమ్మెల్సీ కవిత తదితరులపైనా సీబీఐ గతంలో ప్రధాన చార్జిషీట్, నాలుగు అనుబంధ చార్జిషీట్లను దాఖలు చేసింది. సోమవారం దాఖలు చేసిన ఛార్జిషీట్ ఈ కేసులో చివరి ఛార్జిషీట్ అని ఏజెన్సీ తెలిపింది. 2021 మార్చి 16న ఢిల్లీ సెక్రటేరియట్‌లోని కేజ్రీవాల్‌ని ఆయన ఆఫీసులో టీడీపీ ఎంపీ, మద్యం వ్యాపారి మాగుంట శ్రీనివాసలు రెడ్డి కలిశారని, ఢిల్లీలో మద్యం వ్యాపారంలో తనవంతు సహకారం అందించాల్సిందిగా అభ్యర్థించారని కవితపై ఛార్జిషీట్‌లో ఏజెన్సీ పేర్కొంది. ఆ సమయంలో చేసిన ఎక్సైజ్ పాలసీ 202122లో మార్పులు చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీపై తన బృందంతో కలిసి పనిచేస్తున్నందున కవితను సంప్రదించాల్సిందిగా కేజ్రీవాల్.. మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కోరినట్లు సీబీఐ ఆరోపించింది.ప్రతిగా, కేజ్రీవాల్ తన రాజకీయ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి నిధులు ఇవ్వాలని శ్రీనివాసులు రెడ్డిని కోరినట్లు ఆరోపణలు వచ్చాయి. 202122 ఎక్సైజ్ పాలసీలో మార్పులు చేసేందుకు విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, దినేష్ అరోరా ద్వారా దక్షిణ భారతదేశంలో మద్యం వ్యాపారంతో సంబంధం ఉన్న కొందరు సుమారు రూ.90100 కోట్ల లంచం తీసుకున్నారని సీబీఐ ఆరోపించింది. ఢిల్లీలోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన కొందరు నాయకులు.. ఇతర ప్రభుత్వోద్యోగులకు ఇది ముందుగానే ముట్టజెప్పారు. నిబంధనలను ఉల్లంఘించి, పాలసీ స్ఫూర్తికి విరుద్ధంగా, మద్యం తయారీదారులు, హోల్‌సేలర్లు, రిటైలర్లు అనే ముగ్గురు వాటాదారుల మధ్య ఒక కార్టెల్ ఏర్పడిందని సీబీఐ ఆరోపించింది. అక్రమ లక్ష్యాలను సాధించడంలో కుట్రదారులందరూ క్రియాశీల పాత్ర పోషించారని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని, ప్రభుత్వ ఉద్యోగులు, కుట్రలో పాలుపంచుకున్న ఇతర నిందితులకు అనవసరమైన మేరకు లాభం చేకూరిందని సీబీఐ ఆరోపించింది.

# కేరళను ముందే హెచ్చరించాం

– అయినా వాళ్లు పట్టించుకోలేదు
– కేరళపై కేంద్రహోంమంత్రి అమిత్ షా ఆగ్రహం



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** విరిగిపడే అవకాశం ఉందని కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ప్రకృతి వైపరీత్యం గురించి పినరయి విజయన్ నేతృత్వంలోని కేరళ ప్రభుత్వాన్ని వారం రోజుల ముందే అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ఈ మేరకు కేరళలో చోటు చేసుకున్న ప్రకృతి వైపరీత్యంపై పార్లమెంట్ లో ప్రకటన చేశారు.
కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించాం. ఈ ముప్పు గురించి జులై 23నే అప్రమత్తం చేశాం. దక్షిణాది రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసి.. కేంద్రం తొమ్మిది ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపింది. కానీ, కేరళ ప్రభుత్వం మాత్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. సకాలంలో ప్రజలను తరలించలేదు. ఎన్డీఆర్ఎఫ్ బృందాల రాకతో పినరయి విజయన్ ప్రభుత్వం అప్రమత్తమై ఉండి ఉంటే.. ఇప్పుడు ఇన్ని మరణాలు సంభవించేవి కావు. ఏది ఏమైనప్పటికీ రాజకీయాలకు అతీతంగా కేరళ ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలవాల్సిన సమయం ఇది' అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల గురించి కనీసం ఏడు రోజుల ముందుగానే హెచ్చరికలు ఇవ్వగల నాలుగు దేశాల్లో భారత్ కూడా ఒకటని ఈ సందర్భంగా అమిత్ షా పార్లమెంట్ కు తెలిపారు. వయనాడ్ లో మృత్యుఘోష కొనసాగుతోంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన తాజా సమాచారం ప్రకారం.. కొండచరియలు విరిగిపడిన ఘటనలో 180 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ఘటనలో 91 మంది మిస్సింగ్ కాగా, 200 మందికిపైగా ప్రజలు ఆస్పత్రి పాలయ్యారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. వయనాడ్ లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# నిన్ను మంత్రిని చేసిందే కాంగ్రెస్ పార్టీ

- పార్టీలో నీకు దక్కిన గౌరవం ఇంకెవరికి దక్కలేదు
- చేవెళ్ల చెల్లెమ్మగా నిన్ను దీవించిన పార్టీ కాంగ్రెస్
- సబితా ఇంద్రారెడ్డిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఫైర్



**పాలకుర్తి, విశాల భారతి:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఫైర్ అయ్యారు. సబితా ఇంద్రారెడ్డిని మంత్రి చేసిందే కాంగ్రెస్ పార్టీ అని, కానీ నేడు ఆ విశ్వాసం లేకుండా పార్టీ నేతలపై తనను అసెంబ్లీలో అవమానించారంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సబితా ఇంద్రారెడ్డిని తమ పార్టీ నేతలు అగౌరవపరిచారనే విషయంలో ఎలాంటి నిజం లేదని, సభను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్ష నేతలు విషయాన్ని వక్రీకరిస్తున్నారని కొట్టిపారేశారు. సబితా ఇంద్రారెడ్డికి కాంగ్రెస్ పార్టీలో దక్కినంత ప్రాధాన్యం, గౌరవం వేరే ఎక్కడా లభించలేదని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన అభిమాన నాయకుడని, చేవెళ్ల చెల్లెమ్మగా సబితా ఇంద్రారెడ్డికి నాడు సీఎంగా ఉన్న వైఎస్ఆర్ అధిక ప్రాధాన్యమిచ్చారని గుర్తు చేశారు. నాడు చేవెళ్ల నియోజకవర్గం నుంచే కదా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర మొదలుపెట్టింది.. కాంగ్రెస్ పార్టీలోనే కదా నాడు సబితమ్మను మంత్రి చేసిందంటూ సబితా ఇంద్రారెడ్డికి యశస్విని రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. సునీత లక్ష్మారెడ్డికి కూడా కాంగ్రెస్ పార్టీ తక్కువేమీ చేయలేదని అన్నారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ కు చెందిన ముగ్గురు మహిళా ఎమ్మెల్యేలం సభలో ఉన్నామని, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలకు నిజంగా అవమానం జరిగితే పార్టీలకతీతంగా మహిళలుగా వాటిని వ్యతిరేకించేవాళ్లమని అన్నారు. కానీ సభలో సబితమ్మ, సునీతా లక్ష్మారెడ్డిలకు ఎలాంటి అగౌరవం జరగలేదని అన్నారు. కేవలం సభను తప్పుదోవ పట్టించేందుకే ప్రతిపక్ష నేతలు విషయాన్ని వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కొత్తగా గెలిచిన తనలాంటి మహిళా ఎమ్మెల్యేలు ఇలాంటి ఘటనల నుంచి ఏమీ నేర్చుకోవాలో అర్థంకావడం లేదని యశస్విని రెడ్డి సెటైర్లు వేశారు.

**నాడు సీతక్కను అవమానించారు.. అయినా మేం ఏమీ అనలేదు**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలకు తగిన గౌరవం లభించలేదని అన్నారు. నాడు ఎమ్మెల్యేగా ఉన్న గిరిజన బిడ్డ అయిన సీతక్కను తెలివిలేదు అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవమానించారని అన్నారు. సీతక్కను అవమానించినప్పుడు తాము కూడా ఇష్టమొచ్చినట్లుగా విమర్శలు చేసేవాళ్లమని, కానీ క్రమశిక్షణకు మారుపేరైన తమ పార్టీ నేతలు సంయమనంతో వ్యవహరించారే తప్ప ఎలాంటి రచ్చ చేయలేదని అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను ఏమాత్రం అగౌరవపరచలేదని అన్నారు. తమ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకే బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు.

# విపత్తువేళ నిందలేస్తారా?

**మొదటిపేజీ తరువాయి**

విరిగిపడే అవకాశం ఉందని కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ప్రకృతి వైపరీత్యం గురించి పినరయి విజయన్ నేతృత్వంలోని కేరళ ప్రభుత్వాన్ని వారం రోజుల ముందే అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ఈ మేరకు కేరళలో చోటు చేసుకున్న ప్రకృతి వైపరీత్యంపై పార్లమెంట్ లో ప్రకటన చేశారు.'కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించాం. ఈ ముప్పు గురించి జులై 23నే అప్రమత్తం చేశాం. దక్షిణాది రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసి.. కేంద్రం తొమ్మిది ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపింది. కానీ, కేరళ ప్రభుత్వం మాత్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. సకాలంలో ప్రజలను తరలించలేదు. ఎన్డీఆర్ఎఫ్ బృందాల రాకతో పినరయి విజయన్ ప్రభుత్వం అప్రమత్తమై ఉండి ఉంటే.. ఇప్పుడు ఇన్ని మరణాలు సంభవించేవి కావు. ఏది ఏమైనప్పటికీ రాజకీయాలకు అతీతంగా కేరళ ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలవాల్సిన సమయం ఇది' అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల గురించి కనీసం ఏడు రోజుల ముందుగానే హెచ్చరికలు ఇవ్వగల నాలుగు దేశాల్లో భారత్ కూడా ఒకటని ఈ సందర్భంగా అమిత్ షా పార్లమెంట్ కు తెలిపారు.





# దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

- పాచిపోయిన చికెన్
- కుళ్లిన కోడిగుడ్లు
- వాసనబట్టిన కూరగాయలు
- బయటపడిన ఆహార పదార్థాలు దర్బార్ బాగోతం

**మేడిపల్లి, విశాలభారతి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ కలుషిత ఆహారానికి అడ్డాగా మారింది. గతంలోనూ ఈ రెస్టారెంట్ లో పలు కేసులు నమోదు అయినా మరోసారి తన వైఖరిలో మార్పు రాలేదు. బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు రెస్టారెంట్ లో తనిఖీలు చేపట్టగా విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. బోడుప్పల్ కు చెందిన దత్తాత్రేయ అనే కస్టమర్ కు మంగళవారం రాత్రి ఆహారంలో కలుషిత పదార్థాలు వచ్చినందున సిబ్బందిని నిలదీశారు. దీనికి నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంతో ఆయన ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మేడ్చల్ ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ సమక్షంలో రెస్టారెంట్ లో తనిఖీలు చేపట్టగా రెస్టారెంట్ బండారం బయటపడింది. కుళ్లిపోయిన కోడుగుడ్లు, పాచిపోయిన చికెన్, వాసనబట్టిన కూరగాలు, లేబుల్ లేని వెనిగర్, ఎక్స్పైరీ డేట్ కిచెన్ సామాన్లు వాటర్ బాటిళ్లు తదితర వాస్తవాలు విస్తుగొల్పుతున్నాయి. తనిఖీలు చేపట్టిన అధికారులు శాంపిల్స్ను ల్యాబ్ టెస్టింగ్ కు తీసుకెళ్లారు. పరీక్షల అనంతరం దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మేడ్చల్ ఫుడ్ సేఫ్టీ ఇన్ చార్జి ఇన్స్పెక్టర్ ధర్మేందర్ మీడియాతో తెలిపారు. కాగా యాజమాన్యం మాత్రం తనిఖీలు చేస్తున్న సమయంలో అక్కడ లేకుండా తప్పించుకున్నారు. మీడియాకు సమాధానం ఇవ్వడంలో దాటవేశారు.

**గతంలోనూ దర్బార్ పై కేసులు**

పీర్జాదిగూడ మెయిన్ రోడ్డులో ఉన్న దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ లో గతంలోనూ పలు కేసులు ఉన్నాయి. ఆహార పదార్థాలు కలుషితంగా ఉన్నందున నిలదీసిన వారిపై దాడులు కూడా జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కలుషిత ఆహార పదార్థాలు వాడుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే రెస్టారెంట్ ను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.







# మృతి చెందిన బాలుడు కుటుంబానికి న్యాయం చేయాలి

**భీమదేవరపల్లి,విశాలభారతి :** మండలంలోని ఇటీవలే పాల వాహనం ఢీకొని గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందడంతో అంబేద్కర్ సంఘం నాయకులు వారి కుటుంబానికి న్యాయం చేకూరాలని మండలంలోని ముల్కనూర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ముల్కనూర్ పాల వాహనాన్ని అధిక వేగంతో మద్యం మత్తులో నడుపుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు చేపట్టాలని మృతి చెందిన బాలుడి కుటుంబానికి న్యాయం చేకూరాలని వారు వ్యక్తం చేశారు. మద్యం తాగి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఆవిష్కరణలతో ప్రతిభకు పదును

- ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు సంబంధించి ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోనీ వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఈడీఎం నాగభూషణం అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని, ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని, ఆగస్టు 15వ తేదీ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని ఈడీఎం నాగభూషణం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలతోపాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శిస్తారన్నారు. ఆసక్తి గల వారు ఆవిష్కరణ పేరు, ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫొటోలు, 100 పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని సూచించారు. పేరు, వయస్సు ఫొటో, వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరుతో వివరాలతో పంపించాలన్నారు.



# ఉద్యోగ వీరమణ ఎవరికైనా తప్పదు

**చింతపల్లి, విశాలభారతి:** విధుల్లో చేరిన నాటి నుండి పనిచేస్తున్న సంస్థ ఉద్యోగికి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని ఐసిడిఎస్ సిడిపిఓ అధికారిని లావణ్య కుమారి అన్నారు. పదవి విరమణ చేసిన అనుముల లక్ష్మయ్య అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని సిడిపిఓ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో టైపిస్టుగా అత్యుత్తమ సేవలు అందించిన అనుముల లక్ష్మయ్య బుధవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణలో లక్ష్మయ్య దంపతులను తోటి ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.33 ఎలాంటి మచ్చ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయమని తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా విధులను సక్రమంగా నిర్వహించారని ఉద్యోగులు వివిధ గ్రామాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు కే మంజుల ఎం పద్మ,పి శశికళ సిహెచ్ జ్ఞానేశ్వరి యశోద వసంత విజయలక్ష్మి అంజమ్మ, ఎం హిమవర్ధన్ టి వెంకటేశ్వర్లు, ఖలీల్ పాషా వింజమూరు నరేష్, అంజలి ప్రవీణ్ చారి విఠలాచారి మౌనిక జీవన్ పూజ శ్రీకాంత్ సాయిరాం రమ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో వివాహిత ఆత్మహత్య

- హయత్ నగర్ పోలీసు స్టేషన్ దగ్గర ఉద్రిక్తత
- స్టేషన్ లోకి చొచ్చుకొని వచ్చి పోలీసులపై దాడికి దిగిన మృతురాలి బంధువులు.
- నిందితుడునీ చితకబాదిన మృతురాలి బంధువులు.
- పలువురు పోలిస్ సిబ్బందికి గాయాలు.



**ఎల్బీనగర్, విశాలభారతి:**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంజారా కాలనీలో నిన్న దివ్య అనే వివాహిత మృతి చెందగా బుధవారం నాడు మధ్యాహ్నం ఆమె బంధువులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై ఆందోళనకి దిగారు. దీంతో అక్కడ పోలీస్ స్టేషన్ ముందల ఉద్రిక్తత ఏర్పడింది.దివ్య వివాహిత మృతి చెందిన ఘటన లో భర్త శివ,అత్త కుటుంబ సభ్యులు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరి0చారని ఆరోపిస్తూ తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. దివ్య, శివ కి 14 నెలల క్రితం వివాహం అవ్వగా 6 నెలల పాప వుంది, భర్త శివ అతని కుటుంబ సభ్యులు పరారీలో ఉన్నారని దివ్య మృతదేహాన్ని కనీసం చూపించడం లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దివ్య మృతి చెందిన ఇంట్లోకి వెళ్ళాలన్న పోలీస్ లు వెళ్ళని వ్వట్లేదు అని ఆమె తరుపున ఆరోపించారు.హయత్ నగర్ సీఐ బాధిత కుటుంబ సభ్యులు, ఆందోళన కారులకి న్యాయ౦ చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

# కాంగ్రెస్ కు భయం పట్టుకుంది

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పొలిటికల్ డ్రామా
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**విశాలభారతి, హైదరాబాద్:** రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను చూసి కాంగ్రెస్ కు భయం పట్టుకుందని, లోక్ సభ ఎన్నికల్లో అధికార పార్టీతో సమానంగా బీజేపీ ఎంపీలు గెలవడంతో రాజకీయ డ్రామా ఆడుతున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్రాప్రియేషన్ బిల్లుపై సభలో బీజేపీ సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం అప్రజాస్వామికమని ధ్వజమెత్తారు. ద్రవ్య వినిమయ బిల్లులపై చర్చ సందర్భంగా కావాలనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా నడిపాయని ఫైరయ్యారు. అధికార పార్టీ స్కెచ్ తోనే ఇవాళ సభలో బీఆర్ఎస్ చర్చను పక్కదారి పట్టించారని ఏలేటి ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికార పార్టీ సభను నడుపుతున్న తీరు అప్రజాస్వామికంగా ఉందని మహేశ్వర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తంచేశారు.

# పోచంపల్లి మండలంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుచేయండి

- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**విశాలభారతి, హైదరాబాద్ :** స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగిస్తున్నట్లు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఇప్పటికే 'స్వామి రామానంద తీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్' పోచంపల్లి మండలం జలాల్పురం గ్రామంలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఉందని ఆయన తెలిపారు. ఈ స్కిల్ యూనివర్సిటీని ఇందులోనే స్థాపిస్తే అటు ఖర్చు తగ్గటమే కాకుండా సమయం కూడా కలిసొస్తుందని ఆయన సూచించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
గురువారం, 01.08.2024
హైదరాబాద్




## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

■ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

**ధర్పల్లి విశాల భారతి:** హైదరాబాదులో జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాకు వెళ్లిన ధర్పల్లి మోడల్ స్కూల్, హోన్నజిపెట్ హైస్కూల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులను బుధవారం హైరాబాద్ లో అరెస్టు చేయడం జరిగింది. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకొని పరిష్కరించాలని కోరుతూ ధర్పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపిడిఓ బాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో శారద,విజయ,సత్యవ్వ,బిల్ల పావని,శంకర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బోనాల ఉత్సవాలు

**బాల్కొండ, విశాలభారతి** తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను భీమ్‌గల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ పోతురాజు,శివ సత్తులు,దేవి అమ్మవారి వేషధారణతో ముస్తాబయ్యి పాఠశాలకు చేరుకున్నారు. అనంతరం పాఠశాల నుండి మంగళహారతులతో, డప్పు చప్పుళ్లతో, నాట్యాలు చేస్తూ బస్ స్టాండ్ మీదుగా ఊరి చివరన ఉన్న పోచమ్మ తల్లి గుడికి వెళ్ళి చీరె సారెలతో బోనాలు సమర్పించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షఫీ, మేనేజింగ్ డైరెక్టర్ సన, ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణన్ నాయర్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం

■ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన పన్నాల మహాలక్ష్మి బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి రూ 50వేల విలువ చేసే ల్యాప్ టాప్ ను రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా దామన్న మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుపేద రెడ్డి విద్యార్థులకు వారి చదువులకు ఉపయోగపడేలా చేయూతనివ్వడం ఆనందంగా ఉందన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేసిన లాప్టాప్ ను సద్వినియోగం చేసుకొని విద్యార్థిని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ నిరుపేదలైన విద్యార్థిని విద్యార్థులకు తమ సంఘం ఆధ్వర్యంలో ఎలాంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోదాల రంగా రెడ్డి తదితరులు ఉన్నారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం

■ బిల్లులను చెల్లించిన తర్వాతే ప్రభుత్వం స్థానిక ఎన్నికలను నిర్వహించాలి

**చిగురుమామిడి, విశాల భారతి:** గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో తమకు ఆత్మహత్యే శరణ్యమని సర్పంచుల ఫోరం స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న సర్పంచుల బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో మధుసూదన్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సర్పంచుల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షుడు జక్కుల రవీందర్ మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించిన తర్వాతే, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని వారు కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు, అసలు కట్టలేక నాన ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించలేని ఎడల ఆగస్టు 2న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గాంధేయ మార్గంలో సెక్రెటేరియేట్ ముందు నిరసన తెలుపుతామని చెప్పారు. తమ పెండింగ్ బిల్లులను చెల్లించి తమ ఆదుకోవాలని కోరారు. ముదిమాణిక్యంలో 22లక్షలు, గునుకులపల్లిలో 22లక్షలు, గాగిరెడ్డిపల్లెలో 33లక్షలు, ఓగులాపూర్ లో 3లక్షలు, సీతారాంపూర్ లో 25లక్షలు, ముల్కనూర్ లో 9లక్షలు,లంబాడిపల్లెలో 25లక్షలు, కొండాపూర్ లో 9లక్షలు, సుందరగిరిలో 8లక్షలు, నవాబుపేటలో 27లక్షలు, ఇందుర్తిలో 20లక్షలు, చిగురుమామిడిలో 5లక్షలు, బొమ్మనపల్లి లో 8 లక్షలు, రేకొండలో 8లక్షలు రామంచలో 4లక్షలు, పీచుపల్లి లో 5లక్షలు, ఇందుర్తిలో 20లక్షలు బిల్లులు గత 25నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి తమకు వెంటనే బిల్లులు ఇప్పించాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సన్నిల్ల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, బెజ్జంకి లక్ష్మణ్,గోలి బాపురెడ్డి, తదితరులు ఉన్నారు.

# మహిళా సహకార డైరీ 22వ వార్షిక మహాసభ

■ అదే స్వచ్ఛత సరికొత్త రూపంలో లోగో ఆవిష్కరణ

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ మహిళా సహకార డైయిరీ 22 వార్షికోత్సవం బుధవారం ప్రధాన డైయిరీ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ డైరీ పురోభివృద్ధికి అంకిత భావంతో పట్టుదలతో దేశం, రాష్ట్రం గర్వించే రీతిలో గ్రామీణ మహిళలు ఇతర సంస్థలను ఆలోచింప చేసే విధంగా నిర్వహిస్తున్నందుకు అభినందించారు. అనంతరం ఉత్తమ సంఘాలు వంగర భీమదేవరపల్లి కాశ గూడెం ఉల్లంపల్లి మర్రిపల్లిగూడెం, అత్యధికంగా గేదె ఆవు పాలు సరఫరా చేసిన గుజ్జేటి సరిత, అలుగు రజిత, పోతరాజు రాజమణి, సభ్యులను సన్మానించి మెమోంటం అందించారు. 11 కోట్ల రూపాయల బోనస్ సభ్యులకు అందించినట్లు అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ తెలిపారు. అనంతరం డైరీ నూతన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు, ఆయా గ్రామాల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.





## దొంగల హల్ చల్

■ 3తులాల బంగారం, 45 తులాల వెండి చోరీ

**బాల్కొండ, విశాల భారతి:** తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తున్న దొంగలు.. దొరికింది దొరికినకాడకి దోచేస్తూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. మంగళవారం రాత్రి భీమ్‌గల్ పట్టణంలో దొంగలు హల్ చల్ చేశారు. తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి బంగారం, వెండి ఎత్తుకెళ్లారు. భీమ్‌గల్ ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. భీమ్‌గల్ పట్టణంలోని బోయ గల్లి కాలనీ చెందిన కొత్తవల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఓ గదిలో నిద్రిస్తుండగా ఆ గదికి గడియ పెట్టి మరో గదిలోకి చొరబడ్డ దుండగులు 3తులాల బంగారు,45 తులాల వెండి ఆభరణాలను దొంగిలించారు.ఈ విషయంపై బాధితుడు కొత్తవల శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా క్లూస్ టీంతో నమూనాలు సేకరించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెరగాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి, విశాల భారతి::** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు 24 గంటలు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వనపర్తి జిల్లా మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డు, ప్రసూతి వార్డు, శస్త్ర చికిత్సల వార్డు, ఎస్ ఎన్.సి. యు వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న బెడ్ ల వివరాలు, వివిధ రకాలైన రిజిస్టర్లను పరిశీలించారు. రోజుకు ఎన్ని ఒ.పి లు నమోదు అవుతున్నాయి. ప్రసవాలు ఎన్ని, ఇతర ఆసుపత్రులకు రేఫర్ చేసిన రిజిస్టరును పరిశీలించారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలసి, ప్రైవేటుకు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అధికంగా జరిపించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్.యం.ఒ డా. బంగారయ్య, గైనకాలజిస్ట్ డిపార్ట్మెంట్ హెడ్ డా. అరుణ కుమారి, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## నూతన ఎస్సై సృజన్ కుమార్‌కు సన్మానం

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండల నూతన ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన సృజన్ కుమార్ ను దేవరుప్పుల మండల బిజెపి అధ్యక్షుడు కాసాని సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంత సృజన్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి అజయ్,ఇల్లందుల భాస్కర్, గోలి ఉప్పల్ రెడ్డి ,సంగి రాజు, కారుపోతుల. నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

■ ఓపెన్ జిమ్ ల నిర్మాణాల కోసం భూమి పూజ

**చిగురుమామిడి, విశాల భారతి:** ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ లను ప్రభుత్వం నిర్మిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ, నవాబుపేట గ్రామాల్లో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని 9గ్రామాలకు ఒక్కో గ్రామానికి 5లక్షల రూపాయలను ఓపెన్ జిమ్ ల నిర్మాణానికి మంజూరు చేసినట్లు వివరించారు. ఓపెన్ జిమ్ లను మంజూరు చేసిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులుధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్,జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత,గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ ఎవరికైనా తప్పదు

**చింతపల్లి, విశాల భారతి** విధుల్లో చేరిన నాటి నుండి పనిచేస్తున్న సంస్థ ఉద్యోగికి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని ఐసిడిఎస్ సిడిపిఓ అధికారిని లావణ్య కుమారి అన్నారు. పదవి విరమణ చేసిన అనుముల లక్ష్మయ్య అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని సిడిపిఓ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో టైపిస్టుగా అత్యుత్తమ సేవలు అందించిన అనుముల లక్ష్మయ్య బుధవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణలో లక్ష్మయ్య దంపతులను తోటి ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎలాంటి మచ్చ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయమని తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా విధులను సక్రమంగా నిర్వహించారని ఉద్యోగులు వివిధ గ్రామాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు కే మంజుల ఏం పద్మ, పి శశికళ, సిహెచ్ జ్ఞానేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## సెక్టార్ మీటింగ్ ఏర్పాటు

■ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం దొడ్ల బండ తండ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి ఆధ్వర్యంలో సెక్టార్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జట్టి జయంతి పాల్గొని ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే ఒక గంటలోపు ముర్రుపాలు తాగించాలని, చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. మహిళ సాధికారక శక్తి కోఆర్డినేటర్ శారద మాట్లాడుతూ ఫోక్సో ఆక్ట్, జెండర్ ఈక్వాలిటీ, బేటీ బచావో బేటీ పడవో, హెల్ప్ లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పౌర హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

■ తహశీల్దార్ హుస్సేన్

**దేవరుప్పుల, విశాల భారతి** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దేవరుప్పుల తహశీల్దారు హుస్సేన్ అన్నారు. దేవరుప్పుల మండలం, కామారెడ్డిగూడెం గ్రామంలో బుధవారం తహశీల్దారు హుస్సేన్ పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉంటారని, పౌర హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు నవీన్ కుమార్, ఆర్ఐలు రాజు, ఆంధ్రయ్య, పోలీస్ కానిస్టేబుల్ యాకూబ్, కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణమూర్తి 18వ వర్ధంతి సభను విజయవంతం చేద్దాం

■ సింగారపు రమేష్

**దేవరుప్పుల, విశాల భారతి** భూస్వాములు, దేశ్‌ముఖ్ లు గ్రామాల్లో పెత్తందారి తనం పై ఎదురు తిరిగి వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన వీరోచితపోరాట యోధుడు ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసం కృష్ణమూర్తి అని నేడు ఆయన 18వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలోని సిపిఐ (ఎం)పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశముఖ్‌ల విలాసాలకు అయ్యే ఖర్చు జనం నుండి బలవంతంగా వసూలు చేసేవారని ,అదిచూసిన కృష్ణమూర్తి ఫ్యూడల్ రాచరిక పాలనకు, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించి దళాలుగా ఏర్పాడి ఈ ప్రాంత భూస్వాముల,దేశ్ముఖ్ లను తరిమిన మహావీరుడు కాసం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సభను మండలంలోని ఆయన స్వగ్రామం నీర్మాల గ్రామంలో మండల సిపిఐ(ఎం) కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు,అపార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి హజరు కానున్నారని,ఈ కార్యక్రమంను పార్టీ నాయకులు ,సానుభూతి పరులు ,ప్రజాసంఘాల పాల్గొని అయన ఆశయాలను కోనసాగించాలని, విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటి వెంకట్ రెడ్డి ,పయ్యావుల బిక్షపతి ,గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# దమ్ము చక్రాల ట్రాక్టర్లు రోడ్డుపై తిరిగితే కేసులు నమోదు చేస్తాం

**పినపాక, విశాలభారతి:** దమ్ము చక్రాలతో రోడ్డుపై తిరగ రాదని ట్రాక్టర్ యజమానులకు పోలీసులు, పంచాయతీ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించిన పినపాక మండల కేంద్రంలో మాత్రం ట్రాక్టర్ డ్రైవర్లు పట్టించుకోవడం లేదు. బుధవారం దమ్ము చక్రాలతో రోడ్డు మీద నడుపుతుండగా పినపాక మండల కేంద్రంలో స్థానికులు దమ్ము చక్రాల ట్రాక్టర్ ను అడ్డుకున్నారు. దమ్ము చక్రాలతో రోడ్లమీద నడపడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని వాపోయారు. స్థానిక అధికారులకు ,పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు.



# ప్రతిఘటన పోరు కెరటం లింగన్నకు విప్లవజోహార్లు

**కోదాడ, విశాలభారతి:** స్థానిక లాల్ బంగ్లాలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పూనెం లింగన్న 5వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న ఆదివాసి గుడిసెల్లో ఉదయించిన అరుణ కిరణం అని అన్నారు. సమాజ మార్పు కై సాగే పోరాటాలలో నేను సైతం అంటూ ప్రతిఘటన పోరుబాటలో కదిలిన వ్యక్తి, ఆదివాసీల హక్కుల కోసం, పోడు భూముల పరిరక్షణ కోసం ఇల్లందు ప్రాంతంలో పీడిత ప్రజల పక్షాన నిలిచిన పోరాడిన విప్లవ రణ తరంగం లింగన్న అని అన్నారు. 2018 జులై 31న గుండాల ప్రాంతంలో రోళ్ల గడ్డ అడవిలో పోలీసుల బూటకపు ఎన్ కౌంటర్ లో అమరత్వం చెందాడని గుర్తు చేశారు. పీడిత, తాడిత వర్గాల కోసం, అటవీ హక్కుల సంరక్షణ కోసం ప్రతిఘటన పోరాట పంథా వెలుగులో సమాజ విముక్తికై సాగిన బాటసారి అని కొనియాడారు. అతను అస్తమించినా అతని ఆశయ స్ఫూర్తి నిత్యం ప్రజలను చైతన్య పరుస్తుందని, దోపిడీ పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించమని ముందుకు కదిలిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, విజయ్, మైసయ్య, రవితేజ, నరసింహారావు, కొండలు, ఖాసిం, రామారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పట్ల హర్షం

- మాజీ సర్పంచ్ జక్కుల లింగయ్య యాదవ్



**తుంగతుర్తి, విశాలాభారతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల రుణమాఫీని చెప్పినట్టుగా చేస్తూ 1,50,000 రుణాలున్న రైతులకు రుణ విముక్తులను చేయడం హర్ష నియమని తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామం మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల లింగయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రైతులు అప్పులు తెచ్చి రుణభారంతో ఇబ్బందులు పడుతున్న తీర్పు స్పందించి ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని ఎన్నికల ముందు వాగ్దానం ఇచ్చిన ముఖ్యమంత్రి చేయడం వెనువెంటనే లక్ష్యలు రుణమాఫీ ప్రకటించడం పట్ల యువత రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తుందని గ్రామంలో రైతులు సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు అంతేకాక ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ కూడా చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల రైతాంగం ప్రభుత్వం పనితీరును ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నెరవేర్చి పద్ధతిని హర్షిస్తున్నారని అన్నారు. పండగల సీజన్ ఇంకా రాకముందే గ్రామంలో రైతులు పండగలు జరుపుకుంటున్నారని ఏ రైతు నోటా విన్న రుణమాఫీ గురించి చెప్పుకుంటున్నారని తమకు లక్షణాల రుణమాఫీ అయిందని రైతులు ఆనందంతో చెబుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తీసుకెళ్లాల్సి ఉందని ఆ దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు.



# చదువును ఆయుధంగా చేసుకొని చైతన్యవంతులు కావాలి

- పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్

**సూర్యాపేట, విశాలభారతి** మనుషులంతా ఒక్కటే అనే భావన ప్రతి ఒక్కరిలో ఉంటే సమాజంలో ఎవరి పట్ల ఎలాంటి వివక్షా ఉండదని మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణం 16వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నిమ్న జాతుల పుట్టి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న అంబేద్కర్ జాతికి గొప్ప సందేశాన్ని అందించాలని రాజ్యాంగాన్ని రచించాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అందించాడన్నారు. దళితులు చదువును ఆయుధంగా చేసుకొని చైతన్య వంతులు కావాలని ఎన్నో గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య, ఆహారాన్ని అందించాడని గుర్తుచేశారు. కులాలను మనమే నిర్మించుకున్నామని మనుషులంతా ఒక్కటే అనే భావన ఉంటే ఎలాంటి వివక్ష ఉండదన్నారు. దళితులు చదువు ను ఆయుధంగా చేసుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ ఇందిరా,మానస,మెప్మా సీఈవో ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే కల్వకుర్తి సమగ్ర అభివృద్ధి జరిగింది

- పాలమూరు- రంగారెడ్డికి జైపాల్ రెడ్డి పేరు పెట్టాలి
- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కల్వకుర్తి విశాల భారతి** ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డికి స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి పేరు పెట్టాలని, అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా వచ్చేలా పోరాడి పదివేల కోట్ల నిధులు సమకూర్చాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని జైపాల్ యాదవ్ స్వగృహంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ హయాంలోనే కల్వకుర్తి సమగ్ర అభివృద్ధి జరిగిందని.. అక్కడక్కడ మిగిలిపోయిన పనులను పూర్తి చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల మన్నన



లు పొందాలని జయపాల్ యాదవ్ హితవు పలికారు. కల్వకుర్తి పట్టణంలో బీఆర్ఎస్ హయాంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు అయిందని, 99 సర్వే నెంబర్లో మూడెకరాల స్థలం గుర్తించి అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శంకుస్థాపన కూడా చేశారని, టెండర్లు కూడా అయిపోయాయని గుర్తు చేశారు. కానీ ఇటీవలే రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వచ్చినప్పుడు స్థానిక ఎమ్మెల్యే మళ్లీ కల్వకుర్తికి 100 పడకల ఆస్పత్రి మంజూరు చేయాలని అదేవిధంగా ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల మంజూరు కోరడం విడ్డూరంగా ఉందని జైపాల్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఐదు వేలో పదివేల కోట్లో మంజూరు చేస్తారని అనుకుంటే అరకొరగా నిధులు ఇచ్చి ఈ ప్రాంత ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని జైపాల్ యాదవ్ ఆరోపించారు. రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేసి మాట నిలబెట్టుకోవాలని జయపాల్ యాదవ్ సూచించారు. 6 గ్యారంటీల పేరుతో ప్రజల కల్లబొల్లి మాటలు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచి నిరూపించుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ గౌడ్, జనార్దన్ రెడ్డి, గోవర్ధన్, అంజి యాదవ్, మనోహర్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఉధృతంగా మారిన ఆటో యూనియన్ల జేఏసీ

**బెల్లంపల్లి, విశాల భారతి** అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం మంగళవారం అర్ధరాత్రి నుండే నిర్వహించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆటో జే ఏ సి నాయకులను,కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన ఆటో నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి అని తెలంగాణ రాష్ట ఆటో యూనియన్ల జె ఏ సి అధ్యక్షులు మంద రవికుమార్ అన్నారు.

వందలాది మంది ఆటో డ్రైవర్లు ఒక్కసారిగా అసెంబ్లీ ముందు ప్రత్యక్షమై నిరసన కార్యక్రమం తెలియచేస్తుండగా వెంటనే పోలీసులు నాయకులను కార్యకర్తను చదరగొట్టి ముఖ్యమైన నాయకులను అరెస్టు చేసి హైదారాబాద్ గోషామహల్ శైనయత్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది .ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని రేపు ఎల్లుండి జరిగే రెండు రోజుల అసెంబ్లీ సమావేశాల్లో ఆటో కార్మికుల కోసం ప్రత్యేక బడ్జెట్ వేయి కోట్ల రూపాయలను కేటాయించాలని అలాగే ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చెల్లించాలని, 8000 ఉన్న ఇన్సూరెన్స్ ను వెయ్యి రూపాయలకు తగ్గించాలని ప్రత్యేక ఆటో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్,రాష్ట కార్యదర్శి వేల్పుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ సంఘాల మహాకూటమి ధర్నా దీక్ష పోస్టర్ విడుదల

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఛలో ఢిల్లీ మాదిగ సంఘాల మహాకూటమి ధర్నా దీక్ష పోస్టర్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత బుధవారం విడుదల చేశారు. ఈ ధర్నాలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చిలుముల శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎన్ఎస్ యూఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఆదర్శ వర్ధన్ రాజు పాల్గొన్నారు.



# తొలిమెట్టులోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక పరిశీలన
- గవర్నమెంట్ హై స్కూల్ సందర్శన

**సూర్యాపేట, విశాలభారతి** జీవితానికి తొలిమెట్టు పదవ తరగతి నుండి మొదలవుతుందని జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ అన్నారు. బుధవారం సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని గిరి నగర్ లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఓపి రిజిస్టర్ను పరిశీలించి, వచ్చిన ప్రతి పేషెంట్కు అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను జాగ్రత్తగా పరిశీలించి మందులు అందజేయాలని తెలిపారు. అక్కడ నుండి హనుమాన్ నగర్లో గల గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించారు. స్టాఫ్ రూమ్ లో గల అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించి పాఠశాలలోని అన్ని గదులను పరిశీలించారు. 9వ తరగతిలో జరుగుతున్న డ్రాయింగ్ క్లాసులు నందు కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. అక్కడనుండి 10వ తరగతి గదిని పరిశీలించారు. విద్యార్థులు బాగా చదివి 10/10 పొందాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి నుండే జీవితానికి తొలిమెట్టు మొదలవుతుందని ఇక్కడే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని తెలిపారు. కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు వై. ఎధిపతి రావు, టీచర్లు, మెడికల్ ఆఫీసర్ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలకు ఉచితంగా బూట్ల పంపిణీ

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండలం మోతే ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూర్వ విద్యార్థి అయిన ఇసపెల్లి రవి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ గా పని చేస్తు గ్రామంలోని తన చదువుకున్న పాఠశాలలో ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు 235 జతల బూట్లను ఉచితంగా విద్యార్థులకు అందించారు. ఇట్టి కార్యక్రమం రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు డొల్ల రాజేశ్వర్ బ్యాంక్ మేనేజర్ మిత్రబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అందించారు. అడిగిన వెంటనే విద్యార్థులకు సహాయం చేసిన బ్యాంకు మేనేజర్ రవికి పాఠశాల తరపున ఉపాధ్యాయ బృందం, గ్రామ యువత ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్ ఉపాధ్యాయులు రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు




# వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వని కేంద్ర బడ్జెట్

- కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం

**సూర్యాపేట, విశాలభారతి** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు జరగలేదని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద వ్యవసాయ రంగానికి నిధుల్లో కోత పెట్టడాన్ని నిరసిస్తూ కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు అని అన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ ని ప్రవేశపెట్టి దేశ రైతాంగాన్ని వ్యవసాయ కూలీలను విస్మరించిందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీని అమలు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలన్నారు. రుణమాఫీ పేరుతో రైతు భరోసాను నిర్లక్ష్యం చేయవద్దని వెంటనే రైతు భరోసా నిధులను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా నాయకులు కోటయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం

**సూర్యాపేట, విశాలభారతి** హుజూర్ నగర్ పీఎస్ నందు హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న హమీద్ హుస్సేన్ బుధవారం ఉద్యోగవిరమణ పొందారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్‌కు వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ సన్మానించారు. హమీద్ ఉస్సేన్ వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.



# నూతన తాహసిల్దార్ కు సన్మానం

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండల కేంద్రానికి మెండోరా మండల కేంద్రం నుండి బదిలీపై వచ్చిన తహసిల్దార్ సంతోష్ ని వేల్పూర్ మండల మీసేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మీసేవ ద్వారా ప్రజలకు మరింత సేవలందించడానికి ముందుంటామని తహసిల్దార్ కు తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోపాల్, మీసేవ నిర్వాహకులు రవికుమార్, అంక్సాపూర్ పురుషోత్తం, మీ సేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి

**కల్వకుర్తి, విశాల భారతి** రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పిడిఎస్యు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడి చేపట్టినట్లు పిడిఎస్యు రాష్ట్ర నాయకులు సంతోష్ తెలిపారు. అసెంబ్లీ వద్ద నిరసన తెలియజేస్తే అక్రమంగా అరెస్టులు చేయడం సరైనది కాదని, అరెస్టులకు భయపడేది లేదని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే పి డి ఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తుల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



# విఆర్ఏ వాటదారుల సమస్యలు పరిష్కరించాలి

**తొర్రూరు, విశాలభారతి:** విఆర్ఏ వాటాదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం తొర్రూర్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పురాతన కాలం నుండి గ్రామంలో వీఆర్ఏలు సమాన వాటదారులుగా కొనసాగుతుండగా దాతలు,తండ్రులు వారి వారసులు సమాన భాగాలుగా కొనసాగుతూ గత సంవత్సరం జూలూరు ఆర్డీవో మరియు తహసిల్దార్ లు వీఆర్ఏ పట్టేదారులు, వాటాదారులకు నోటీసులు పంపించి వాట్ ఆర్ దారులమైన మాతో సంతకం చేయమని మమ్మల్ని అడగగా మాకు ఉద్యోగమే బ్రతుకు తెరువు ఉద్యోగం లేకుంటే మాకు జీవనాధారం లేదని కోరడంతో మీ ఉద్యోగం ఎక్కడికి పోలేదని మేమే బాధ్యత తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం మా వాటా,ఉద్యోగం గురించి ఆర్డిఓ ఎమ్మార్వోలను అడిగితే మాకు సంబంధం లేదని అంటున్నారని వాపోయారు. కావున దయచేసి మాకు రావాల్సిన జీతం డబ్బులు మా వాటా మాకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వాటాదారులు షేక్ షరీఫ్, చెట్టబోయిన రామచంద్రు, చెట్టబోయిన సంతోష్,నిజాం, రవీందర్ సాయి, హుస్సేన్, జానీ, సైదా, మోయినోదిన్, కాసిం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య పనులు

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్ర పరిధిలోనే పలు గ్రామపంచాయతీలో కార్యదర్శులు పరిశుద్య పనులు చేపట్టారు. పేరూరు గ్రామపంచాయతీలో రాంపురం,చిన్న గొల్లగూడెం, పేరూరు గ్రామాలలో దోమలను నివారించేందుకు మురికి కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను నీరు నిల్వ ఉండకుండా కాలువలు పనులు చేపట్టారు. గ్రామంలోని వీధులకు ఇరువైపుల గ్రామపంచాయతీ కార్మికుల చేత బ్లీసింగ్ పౌడర్ పాసింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# పదవీ విరమణ పొందిన ఎస్సైలను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం, విశాలభారతి:** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సైలు ఖాజా నసీరుద్దీన్ మరియు శ్రీనివాసరావు ను బుధవారం నాడు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఖాజా నజీరుద్దీన్, జిల్లా షీ టీం నందు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు బుధవారంతో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,షీటీం ఎస్సై రమాదేవి మరియు తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- **ఎస్సై రాజేందర్**

**కరకగూడెం, విశాలభారతి:** ప్రతి వాహనదారుడు, అన్ని పత్రాలు కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన అన్నారు. కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వీరాపురం క్రాస్ రోడ్ వద్ద తమ సిబ్బందితో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని ఆయన అన్నారు. ద్విచక్ర వాహన దారుడు వాహనానికి నెంబర్ ప్లేట్ కచ్చితంగా ఉండాలని లేని పక్షంలో నూతన చట్టాల ప్రకారం వారికి శిక్ష అర్హులని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హెల్మెట్ ధరించడం వలన ప్రాణహాని జరగదని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష పడుతుందని ఆయన తెలిపారు. ట్రాక్టర్ యజమానులు దమ్ము చక్రాలతో రోడ్లమీద తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీశైలం, రమేష్, రాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ భూములను రైతులకు ఎప్పుడు తిరిగిస్తరు..?

- ఫార్మాసిటీ రద్దుపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి
- ఎన్నికల ముందు చెప్పిన మాటలకు , నేటి మాటలకు పొంతనలేదు
- ఫార్మా సిటీపై అధికారపార్టీ నేతలు తలోదారి
- ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు వారి భూములను ఎప్పుడు అప్పగిస్తారని ఇబ్రహీం పట్నం మాజీ ఎమ్మెల్యే , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కందుకూరు మండలంలోని మీర్ఖాన్ పేట్ లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ (నైపుణ్య శిక్షణ కేంద్రం) భూమి పూజలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఫార్మాసిటీ పై ప్రభుత్వ విధి విధానాన్ని స్పష్టంగా తెలపాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. శాసనసభ ఎన్నికల ముందు ఫార్మాసిటీని రద్దుచేస్తామని, భూములను తిరిగి రైతులకిచ్చేస్తామని 'పదే పదే చెప్పారని , కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టో లో పొందుపరచాలని గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేస్తున్నామని ప్రకటించారు. రెండు రోజులకే రద్దులేదని మళ్ళీ వారే చెప్పారన్నారు.టౌన్ షిప్ ల నిర్మాణమని మరోసారి చెప్పారు. ఐటి కంపెనీలు వస్తున్నాయని , ఫార్మా విలేజ్ లని మరోసారి అంటున్నారన్నారు. అసలు మీ ప్రభుత్వానికే విధానం ఉందా? అని ప్రశ్నించారు. లష్కర్ గూడలో సిఎం మాట్లాడుతూ ట్యాబ్లెట్లు తయారు చేసే కంపెనీలు, ఫార్మహబ్ ఏర్పాటు వేయబోతున్నామని చెప్పి మరో గందరగోళానికి తెరలేపారన్నారు. రైతులను మభ్య పెట్టే మాటలకు తెరదించాలని సిఎం స్పష్టంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టు ఫార్మాసిటీని రద్దు చేసి, భూములను తిరిగి రైతులకిచ్చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఫార్మాసిటీ కి కొంగరకలాన్ నుండి 200 అడుగుల వెడల్పు రోడ్డు , యాచారం నుంచి 100 అడుగుల వెడల్పు రోడ్డు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీకి అనుబంధంగా మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించింది అన్నారు. నేడు దీని అమలుకే కార్యవరణ మొదలు పెట్టడం దేనికి సంకేతం అని అడిగారు. గత ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డి, కోదండరాంరెడ్డి, తీన్మార్ మల్లన్న ఫార్మాసిటీ రద్దుపై, భూములను తిరిగి రైతులకివ్వడంపై చేసిన ప్రకటనలను గుర్తు చేస్తున్నామన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఫార్మాసిటీ రద్దుచేసి రైతుల భూములు రైతులకు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజక వర్గాలకు ఉపయోగపడేలా ప్రభుత్వ దవాఖాన మెడికల్ కాలేజీ నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం మీరఖాన్ పేటలో శంకుస్థాపన చేసిందని , వాటి పనులను వెంటనే ప్రారంబించాలని సీఎం ను డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి , యాచారం మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మేడిపల్లి నక్కలతో మాజీ సర్పంచ్ పాచ్య భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి రవికిరణ్ రెడ్డి, కొంద్రు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు ఉచిత పుస్తకాలను పంపిణీ

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, విశాలభారతి:** పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీసం బ్యాగులు పెన్నులు పుస్తకాలు కొనలేని ఆర్థిక స్థితిలో ఉన్న విద్యార్థులకు ఆదుకోవడంలో తానేప్పుడు ముందుంటానన్నారు. పేద విద్యార్థుల చదువుల కోసం ఆర్థికంగా సహాయం చేయాలని ఆయన సూచించారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని కూకట్పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో గత సంవత్సరం పుస్తకాలు పెన్నులు బ్యాగులు కిట్లను అందించామన్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలానగర్ రాజీవ్ గాంధీ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో 170 మంది విద్యార్థులకు బ్యాగులను కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కాజా ,అబ్దుల్ ,అజిత్,కెఎం నరేష్, స్కూల్ హెడ్మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభ వాయిదా వేయాలి

- **ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి డిమాండ్**



**భద్రాచలం, విశాలభారతి:** పిసా చట్టానికి విరుద్ధంగా గ్రామ సభ ఏర్పాటు చేయాలనే నిర్ణయం ఉపసంహరించుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాల కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. పిసా చట్టం ప్రకారం గ్రామసభ నిర్వహించట్లేదని ఆదివాసులను ఇంకా అమాయకులను చేసి అధికారులు ఆటలాడుతున్నారని ఆమె మండిపడ్డారు. రాజకీయ ఒత్తులకు తలొగ్గి గ్రామపంచాయతీ ఈవో గ్రామసభకు నోటీసులు ఇవ్వడం సరైన విధానం కాదని ఆమె అన్నారు..కొందరి ప్రోత్బలంతో అధికారులు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆదివాసుల ప్రాంతంలో ఆదివాసుల చట్టాలను గౌరవించకుండ ఇష్టాను సారంగా వ్యవహరించటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని ఆమె తెలిపారు. ఫిఫ్త్ షెడ్యూల్ భూభాగంలో సహజ వనరులు నిధి నిక్షేపాలు ఆదివాసుల సొత్తని ఆమె గుర్తు చేశారు. 75 సంవత్సరాల నుంచి అణచివేతకు, దోపిడి కి ఆదివాసీలు గురవుతా ఉన్నారని ఏ చట్టాన్ని కూడా సరైన పద్ధతిలో అమలు చేయట్లేదని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. చట్టాలు అనేటివి చెత్త కుప్పలో వేయటానికి కాదని వాటిని సక్రమంగా అమలుపరిస్తే ఆదివాసులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని అందుకే ఇటువంటి స్టేట్మెంట్లు కూడా గిరిజన నాయకులు ఇచ్చే వారు కాదని ఆమె పేర్కొన్నారు స్వయం పరిపాలన కోసం1996 నుంచి పిసా చట్టం అమల్లోకి వచ్చింది దాని ద్వారా గిరిజన గ్రామాలు ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా విద్యాపరంగా ఉద్యోగం పరంగా అభివృద్ధి చెందటానికి పిసా చట్టం దోహదపడుతుందని పేర్కొన్నారు. పిఓ పర్యవేక్షణలో కూడిన పీసా గ్రామసభను నిర్వహించాలని చట్టం చెబుతా ఉంటే దాన్ని పెడసేవన పెట్టి గిరిజనుల అభివృద్ధిని కాల రాస్తున్నారని గిరిజనేతర పెత్తందారులకు కొమ్ముకాస్తూ గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని ఆమె మండిపడ్డారు. పిసా చట్టం గిరిజనుల హక్కు అని దానికి వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించిన ఊరుకునేది లేదని ఆమె ఉద్ఘాటించారు. రేపటి గ్రామసభను వాయిదా వేయాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కంగాల రమణకుమారి, శీలం దుర్గ, పలక ఆదిలక్ష్మి, కాక కృష్ణవేణి, కుంజ సరిత, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

# నరకయాతన పడుతున్న ప్రజలు



**మణుగూరు, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలో గల శివలింగాపురం142 వార్డులో గల సాయిరామ ఫంక్షన్ హాల్ ఎదురు గల్లీలు అధ్వానంగా ఉన్నాయి. రోడ్లు మురికి కాలువలు సైడ్ డ్రైన్లు లేక దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. ప్రజలు అర్ధరాత్రి ఇళ్లల్లోకి పాములు చొరబడుతూ ఉండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది ఇకనైనా,పట్టించుకోని దోమల మందు పిచికారి చేయాలని, బావిలో బీచ్ పౌడర్ వేయాలని మున్సిపాలిటీ కమిషనర్ను ప్రజలు వేడుకుంటున్నారు. చెత్త వాహనాలు రాకపోవడంతో ఆ చెత్తను ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో వేస్తున్నారు. ఆరు నెలలకు కూడా ఒక చెత్త బండి రావడం లేదని ప్రతి సంవత్సరం ఇంటి పన్నులు యధావిధిగా కట్టించుకుంటున్నారు తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదంటూ మహిళలు వాపోతున్నారు. పాడుబడిన ఇల్లు ,ఇంటి ఓనర్లకు నోటీసులు ఇచ్చి. చట్ట పరిధిలో చర్యలు తీసుకొని ఇళ్లను కూల్చివేయాలని ఇలా ఉండడం వల్ల పెద్ద పెద్ద పాములు చొరబడి కుటుంబంతో పిల్లాపాపలతో ఉంటున్న ఇళ్లలోకి పాములు చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయంటూ చుట్టుప్రక్కల ప్రజలు మున్సిపాలిటీ పై కన్నెర్ర చేస్తున్నారు.

# కీసర మండలంలో మినీ సిటి ఏర్పాటు చేయాలి

- **మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి.**



**విశాలభారతి,కీసర :** హైదారాబాద్ చుట్టూ పైలెట్ ప్రాజెక్ట్ కింద పదకొండు మిని సిటిలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం. బుధవారం మీడియా సమావేశంలో భోగారం మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాలు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ ఒక్క పెద్ద ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేయలేదని అన్నారు. హైదారాబాద్ కి అతి సమీపంలో ఉన్న ప్రసిద్ధి పుణ్య క్షేత్రం కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఉందని అన్నారు. అయిన ఇంతవరకు కీసర మండలం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అప్పట్లో దేవందర్ గౌడ్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి గెలిచి ఆయన స్వగ్రామం వైపు ఏర్ పోర్ట్ వేయించుకున్నాడు అని గుర్తుచేశారు.కీసర మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేస్తున్నారు అని చెప్పి అనతికాలంలో అది కూడా ఏర్పాటు చేయలేదు అని అన్నారు.మినీ సిటి ఏర్పాటు చేయడానికి మండలంలోని బోగరం గ్రామంలో సర్వే నంబర్ 283 లో సుమారు 68 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది అని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద కీసర మండలంలో కూడా మినీ సిటి ఏర్పాటు చేసి మరింత అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికే శామీర్ పేట్ మండలం అభివృద్ధిలో దుసుకపోతుంది మళ్ళీ తుర్కపల్లిలో మినీ సిటి ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం ఉంది అని అన్నారు.ఇప్పటికీ అయిన కీసర మండలంలో మినీ సిటి ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం రాజకీయ పార్టీ నాయకులు తోడ్పడాలని అన్నారు.



# దుబ్బగూడెంలో ఆరోగ్య శిబిరం

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలో కృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలో దుబ్బగుడం గ్రామంలో పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి తరుణ్ ఆధ్వరంలో ఆరోగ్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలం సీజన్ వ్యాధుల జ్వరాలతో బాధపడుతున్న గిరిజన కుటుంబాలకు మలేరియా టైఫాయిడ్ రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జ్వరం వచ్చిన వెంటనే పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకోవాలని. వేడి చేసి చల్లార్చిన నీరు మాత్రమే త్రాగాలని ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తరుణ్ హెల్త్ అసిస్టెంట్ తిరుపతి సంగీత రాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# యాచకులకు ఆహార పొట్లాల అందచేత

**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలంలోని చేతనా మీ సేవా నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్ పుట్టిన రోజును పురష్కరించుకొని ఆయన మిత్ర బృందం బుధవారం యాచకులకు ఆహార పొట్లాలను అందచేశారు. వీటిని గిరిజన, మహిళా సంఘ నాయకులు పూనెం కృష్ణ, సీతామహాలక్ష్మీ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ సేవా ద్వారా అందరికీ ప్రభుత్వ సేవలను అందించే రంజిత్ పరోపకారంలోను ముందుండటం అభినందనీయమని అన్నారు. అనాధలకు, విపత్కర స్థితిలో ఉన్న పలువురిని ఆయన ఆర్థిక సాయం అందచేసిన ఘటనలు ఉన్నాయని అన్నారు. ఇటువంటి మంచి వ్యక్తి మరెందరికో సాయం చేయాలని కోరుకుటుంనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల వెంకటేశ్వర్లు, రంజిత్ నాయక్, ఆసన్ మిథేన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

■ **జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**జోన్ పరిధిలోని వీధి దీపాల నిర్వహణపై జడ్సీ ఉపేందర్‌రెడ్డి తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి దీపాల నిర్వహణపై పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలని, పని చేయని వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన రహదారులతో పాటు కాలనీ రహదారులపైనా ఎక్కడ వీధి దీపాలు పని చేయకపోయిన మార్చాలన్నారు. ఇప్పటికే జోన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నెలకొన్న వీధీ దీపాలపై ఫిర్యాదులు అందుతున్నాయని,ఆగస్టు 3 లోగా అన్నింటినీ పరిష్కరించాలని జడ్సీ ఆదేశించారు.ప్రతి నిత్యం వచ్చే ఫిర్యాదులను ప్రాంతాల వారిగా విభజించి స్థానిక సిబ్బందికి పురమాయించి తగు చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయంతో ట్విటర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని జడ్సీ స్పష్టం చేసారు.ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పార్కులు ఆహ్లాదానికి నెలవుగా ఉండాలి

■ **జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:**పార్కులు పచ్చదనంతో ఆహ్లాదానికి నెలవుగా ఉండాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అందుకోసం పచ్చదనం పెంపుకు మరింత కృషి జరగాలన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని యూసుఫ్ గూడ సర్కిల్‌లో కృష్ణకాంత్ పార్కు , యూసుఫ్ గూడ బస్తీ, బోరబండ, ఆర్‌కే కాలనీ , కల్యాణ్ నగర్‌లలో అధికారులతో కలిసి జడ్సీ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణకాంత్ పార్కు ఎంతో చారిత్రాత్మకమైనదని దాని ప్రత్యేకతను కాపాడుకుంటూ మరింతగా పచ్చదనంతో ఉట్టిపడేలా చర్యలు చేపట్టాలన్నారు. పార్కులోపల ఎటువంటి చెత్త సహా గ్రీన్ వేస్ట్ లేకుండా చూడాలని, చెట్లను సంరక్షణకు నిరంతరం చర్యలు తీసుకుంటూ నూతన మొక్కలను నాటాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. వాకింగ్ సహా కుటుంబంతో సేద దీరేందుకు వచ్చే ప్రజానీకం పార్కులోపలి పచ్చదనంతో ఎంతో ఆహ్లాదాన్ని పొందేలా తీర్చిదిద్దాలన్నారు. కాలనీలలో పారిశుద్ధ్య పనులను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని వ్యర్థాలను ఎప్పటికపుడు తొలగించాలని సూచించారు. రహదారులపై వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, గుంతలను ఎప్పటికపుడు పూడ్చివేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ఎంటమాలజీ ఆధ్వర్యంలో తగు నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. ఆయన వెంట డీసీ నాయక్ , అనీల్‌కుమార్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బిజెపి నేతలు అరెస్ట్

**పటాన్ చెరు,విశాలభారతి;**రాష్ట్రంలో జరుగుతున్న అగత్యాలపై అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు నంద రెడ్డి, జిల్లా కార్యదర్శి రజిని, శ్రీలక్ష్మి తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. బీజేపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి నివాసంలో వారిని హౌస్ అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీత రామచంద్రపురం డివిజన్ అధ్యక్షురాలు బసమ్మ మరియు కనక రాజు జి మల్లేష్ లక్ష్మణ్ గౌడ్ పెంట రెడ్డి జైపాల్ రెడ్డి రాంబాబు బీజేవైఎం భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు శంకర్, రామచంద్రపురం బీజేవైఎం మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్, రాజేశ్వరి, భగవద్గీత షీలా శైలజ, జిల్లా, రాష్ట్ర, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న చిన్న ముదిరాజ్

■ **అమ్మవారికి ప్రత్యేక పూజలు**



**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు పట్టణంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ (చిన్న ముదిరాజ్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ఆలయాల్లో అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్న ముదిరాజ్ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న బోనాల పండుగను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆయన అమ్మవార్లకు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్కలి శ్రీనివాస్, సోమిత్ ముదిరాజ్, సాయికుమార్ ముదిరాజ్, నితీష్ ముదిరాజ్, గాలయ్య యాదవ్, విజయ్, మల్లేష్ యాదవ్, భువన్ నాగేంద్ర, ఈశ్వర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య వి.వి.బసవరావు పదవీ విరమణ సభ

■ **లైఫ్ జర్నీ ఆఫ్ ఎ ప్రొఫెసర్ పుస్తకావిష్కరణ**



**సికింద్రాబాద్ , విశాలభారతి:**ఓయూ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో సీనియర్ ప్రొఫెసర్ ప్రో. వి.వి. బసవ రావు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా టెక్నాలజీ కళాశాలలో ఓయూ టీచర్స్ అసోసియేషన్ లోకల్ ఔట మరియు ఔట(సి) ఆధ్వర్యంలో టెక్నాలజీ కళాశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. చింత సాయిలు మాట్లాడుతూ.ప్రో. వి.వి. బసరావు తో ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు టెక్నాలజీ కళాశాలకు చేసిన సేవలను కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రో. వి. రమేష్ కుమార్ మాట్లాడుతూ.ప్రో. బసవ రావు ప్రత్యేకమైనటువంటి వ్యక్తి అని టెక్నాలజీ కళాశాలలో ఎన్. బి. ఎ. అక్రిడిటేషన్ , టేక్విప్ కోఆర్డినేషన్ అంతేకాకుండా వివిధ హోదాలలో సమర్థవంతంగా పనిచేసిన ఆయన నాయకత్వాన్ని ఎవరు మరువలేరన్నారు. ఈ సందర్భంగా టెక్నాలజీ కళాశాల ఆచార్యులు ప్రసంగించారు. ఆచార్య వివి బసరావుతో ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సాదం ఐలయ్య రాసిన " లైఫ్ జర్నీ ఆఫ్ ఏ ప్రొఫెసర్ వివి బసవరావు " (చేనేత కార్మికుల నుండి ఇంజనీరింగ్ (ప్రొఫెసర్) వరకు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రో. వి.వి.బసవ రావు మాట్లాడుతూ. 1997లో టెక్నాలజీ కళాశాలలో జాయిన్ అయినప్పుడు రీడర్ గా జాయిన్ అయ్యానని ఆనాటి నుండి టెక్నాలజీ కళాశాలతో తనకు ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తన జీవన ప్రస్థానంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టెక్నాలజీ కళాశాల ఆచార్యులు ఉద్యోగులు ఆచార్య వివి బసవ రావుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఓయూ టీచర్స్ అసోసియేషన్ ఔటాసి ప్రెసిడెంట్ వి.భాస్కర్ ,బసవ రావు సతీమణి గౌరి పద్మావతి, కుటుంబసభ్యులు,ఆచార్యులు,ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఎం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

■ **అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

■ **రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** కందుకూరు మండలంలోని మీర్ ఖాన్ పేట్ లో గురువారం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో జిల్లా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ శశాంక, సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీర్ ఖాన్ పేట్ లో పర్యటన సందర్భంగా బుధవారం రాష్ట్ర రవాణా , రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక కలిసి మీర్ ఖాన్ పేట్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీఓ సురజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మాల్ పాలకేంద్రం మేనేజర్ వీడ్కోలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**యాచారం మండలంలోని మాల్ పాలసీతలీకరణ కేంద్రం మేనేజర్ కరుణాకర్ వీడ్కోలు కరుణాకర్ కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షుడు , గ్రూప్ లీడర్లు సమక్షంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదర్ డైరీ ఎండి. బి.కృష్ణ, అకౌంట్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి, ప్రస్తుత మేనేజర్ వెంకటయ్య, మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుర్మిద్ద సొసైటీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... గత 12 సంవత్సరాల నుండి కరుణాకర్ ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉండి రైతులకు సంబంధించిన ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేవారని తెలిపారు. అలాగే పాల బిల్లులను కూడా సకాలంలో రైతులకు చెల్లించడంలో ఎప్పుడూ కూడా ముందుండేవారన్నారు. రైతులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నర్సిరెడ్డి, జంగయ్య, రామ్ రెడ్డి, సంపత్ రెడ్డి, రమేశ్, శివరామిరెడ్డి, అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, సూపర్వైజర్ గణేష్, వివిధ గ్రామాల సొసైటి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

■ **సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ అజయ్ యాదవ్**

**బోడుప్పల్ , విశాలభారతి;**బోడుప్పల్ కార్పొరేషన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు కార్పొరేషన్ పరిధిలోని 24 వ డివిజన్ లో రూ.40 లక్షల నిధులతో జ్యోతి నగర్ నుండి చిలుక నగర్ వెళ్ళే మార్గంలో నూతన సీసీ రోడ్డు పనులకు డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుర్రాల రమాదేవి వెంకటేష్ యాదవ్, డీఈ చిరంజీవి, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


GITAM
DEEMED TO BE UNIVERSITY


# ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్ మెంట్ కోర్సులో ప్రవేశాలు

**పటాన్‌చెరు,విశాలభారతి:**గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్ మెంట్ పేరిట ఇటీవల ప్రారంభించిన కొత్త కోర్సులో ప్రవేశాలు కొనసాగుతున్నట్టు కోర్సు సమన్వయకర్త డాక్టర్ ఐ.బీ.రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మెడిక్ జోన్ (ఏఎంటీజెడ్), అకాడమీ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ (ఏహెచ్ఏ) ల సంయుక్త సహకారంతో దీనిని ప్రారంభించామన్నారు.ఆరోగ్య పరిరక్షణకు తదుపరి తరం నాయకులను రూపొందించే లక్ష్యంతో ఈ రెండేళ్ల పూర్తికాల ఎంబీ ఏ కోర్సును ఆరంభించామని, ఆరోగ్య సంరక్షణ రంగంలోని చిక్కులతో అధునాతన నిర్వహణ పద్ధతులను ఇది అనుసంధానిస్తుందని డాక్టర్ రాజు తెలిపారు. హెల్త్ కేర్ పరిశ్రమ నిపుణులతో అనుసంధానం కావడానికి, ఆరోగ్య పరిరక్షణ రంగంలోని ఆధునిక ధోరణలతో పాటు ఆ రంగ అభివృద్ధిపై కూడా అవగాహన ఏర్పరచుకునే వీలుందన్నారు. ఈ కోర్సు చదవాలనుకునే ఔత్సాహికులు గీతం వెబ్ సైట్ (https://apply. gitam.edu/) ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని డాక్టర్ రాజు తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు, ఆర్థిక అవసరం ఉన్నవారికి ఉపకార వేతనాలు (స్కాలర్ షిప్ లు) అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హత, ప్రవేశ వివరాలు, స్కాలర్ షిప్ గురించి మరింత సమాచారం కోసం పి. మల్లేశ్వరరావు 99 488 777 55ని సంప్రదించాలని ఆయన సూచించారు.




# ఘనంగా కాకని శ్రీలత పదవీ విరమణ సభ

■ **వీడ్కోలు పలికిన ఇఎంఆర్సీ ఉద్యోగులు**

**సికింద్రాబాద్ ,విశాలభారతి:**గత 37 సంవత్సరాలుగా ఓయూ ఇఎంఆర్సీ కి టెక్నికల్ అసిస్టెంట్ కాకని శ్రీలత వృత్తి పరమైన సేవాలు ఎనలేనివని ఇఎంఆర్ సి డెరైక్టర్ రఘుపతి అన్నారు. బుధవారం టెక్నికల్ అసిస్టెంట్ గా సేవాలు అందిస్తున్న పదవీ విరమణ చేస్తున్న కాకని శ్రీలత పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ఆమె సేవాలు ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీలతకు అధికారులు, ఉద్యోగులు , సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలత మాట్లాడుతూ తన సగం జీవితం ఈ సెంటర్ లో గడిపాను అని , ఇక్కడ అధికారులు ఉద్యోగులు అందించిన సహాయ సహకారాలు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వృత్తి పరమైన జీవితాన్ని ఎంతో ఆస్వాదించినట్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త రిటైర్ అగ్రికల్చర్ వర్సిటీ ప్రొపెసర్ కృష్ణయ్య , ప్రో.జగదీశ్వర్ రావు ,ఓయూ ,ఇఫ్లూ ఈ యం ఆర్సీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలతను ఘనంగా సన్మానించారు.



# జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ

**వాజేడు, విశాలభారతి:** వాజేడు మండల కేంద్ర పరిధిలోని చీకుపల్లి జాతీయ రహదారిపై వెంకటాపురం సర్కిల్ సిఐ బండార్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా ఇటుగా వస్తున్న వాహనాలను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎటువంటి అసంఘటిత సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ సీఐ బండార్ కుమార్, వాజేడు ఎస్ఐ హరీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఫిష్ మార్కెట్లో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పదు

■ **ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్**

**కూకట్ పల్లి,విశాల భారతి:**కేపీహెచ్ బి కాలనీ చైతన్య ఫుడ్ కోర్ట్ సమీపంలోని ఫిష్ మార్కెట్ ను తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయి కుమార్ సందర్శించారు. అనంతర కార్పొరేషన్ చైర్మన్ ఫిష్ మార్కెట్ లోపల అవకతవకలు జరుగుతున్నాయని, బయట వ్యక్తులు కొంతమంది వచ్చి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని తెలియడంతో ఫిష్ మార్కెట్లో వెళ్ళి అడిగి తెలుసుకున్నారు.డబ్బులు వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి శిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. వారం రోజుల్లో న్యాయబద్ధమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని మీడియా సమక్షంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కూకట్పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సంజీవరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,కృష్ణ రాజ్ పుత్ ,మేకల మేకల్, దిండి,అరవింద్రెడ్డి,రేష్మ,సంధ్యారాణి,రత, గంధం,రాజు,శివచౌదరి,మల్లీ,రాజుముదిరాజు, లుంగీరాజు,కిట్టు,వనజ,యమునా,మనీ,ఫణీంద్ర కుమార్, సుందరి, తదితరులు పాల్గొన్నారు.




# డబుల్ ఇస్మార్ట్

## డబ్బింగ్ కంప్లీట్ చేసిన రామ్

హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' లో ఉస్తాద్ రామ్ పోతినేని, సంజయ్ దత్‌ల డైనమిక్ క్లాష్ ను పవర్ ఫుల్ గా ప్రెజెంట్స్ చేస్తున్నారు డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్. ఆగస్టు 15న ఈ మూవీ విడుదల కానుంది. బ్లాక్‌బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్ గా వస్తున్న ఈ మూవీ డబుల్ ఇంటెన్స్, గ్రాండియర్ గా వుండబోతుంది. ఈ మూవీకి రామ్ పోతినేని తన డబ్బింగ్‌ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మేకర్స్ డబ్బింగ్ సెషన్ నుంచి వీడియోను విడుదల చేశారు. కొత్తగా రిలీజ్ చేసిన క్లిప్‌లో, రామ్ తన క్యారెక్టర్ మాస్ అప్పీల్‌ను హైలైట్ చేసే పవర్ ఫుల్, ఇంపాక్ట్ ఫుల్ డైలాగ్‌ను చెప్పారు. 'మామ... మాస్క్ ఉంటె నీకు దొంగోడు మాత్రమే కనపడత డు... మాస్క్ లేకుంటే నీకు మి*డెదు కనపడతడు ..."అంటూ రామ్ చెప్పిన డైలాగ్ అదిరిపోయింది. ఈ డైలాగ్ మూవీలో రామ్ హైఆక్టేన్, లార్జర్ దేన్ లైఫ్ క్యారెక్టర్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. ఈ పాన్‌ఇండియా చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. పాటలు, టీజర్ థంపింగ్ రెస్పాన్స్ తో సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.

# ఆగస్టు 2న 'మిస్టర్ బచ్చన్' నుంచి థర్డ్ సింగిల్

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' పై ఎక్సయిట్మెంట్ పెరుగుతోంది. షోరీల్, మొదటి రెండు సింగిల్స్, టీజర్ థంపింగ్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ ఇప్పుడు మూవీ థర్డ్ సింగిల్- జిక్కీకి సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. లేటెస్ట్ పోస్టర్ సూచించినట్లుగా, థర్డ్ సింగిల్ జిక్కీ మెలోడియస్ రొమాంటిక్ నెంబర్. పోస్టర్ రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ మెస్మరైజింగ్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తోంది. ఈ సాంగ్ వారి ఆన్-స్క్రీన్ రొమాన్స్‌కు సెలబ్రేషన్ గా మాగ్నటిక్ పెర్ఫార్మన్స్ తో మెలోడీని బ్లెండ్ చేసేలా ఉండబోతోంది.



# 'విశ్వం' నుంచి జర్నీ ఆఫ్ విశ్వం రిలీజ్



మాచో స్టార్ గోపీచంద్, స్టైలిష్ డైరెక్టర్ శ్రీను వైట్ల అప్ కమింగ్ మూవీ విశ్వం. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మేకర్స్ ది జర్నీ ఆఫ్ విశ్వం అనే వీడియోతో ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేశారు. ఆడియన్స్ లో ఎక్సయిట్మెంట్ ని క్రియేట్ చేస్తూ సినిమాలో ఎలాంటి ఎలిమెంట్స్ ఉంటాయో తెలియజేసేలా ఈ వీడియోని అద్భుతంగా డిజైన్ చేశారు. వండర్ ఫుల్ విజువల్స్, డైనమిక్ అండ్ స్టైలిష్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ఈ వీడియోలో వున్నాయి. ప్రేక్షకులను అలరించే ఇంపార్టెంట్ హ్యూమర్ సీక్వెన్ వుంది. అలాగే ప్రేక్షకులని సీట్ ఎడ్జ్ లో ఉంచే అడ్రినలిన్‌పంపింగ్ మూమెంట్స్ వున్నాయి. శ్రీను వైట్ల మార్క్ హ్యూమర్, యాక్షన్, కామెడీ ని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తోంది. ప్రమోషనల్ వీడియోలో ప్రజెంట్ చేసిన విధంగా సినిమా విజువల్ గా అద్భుతమైన లొకేషన్స్ చిత్రీకరించారు. గోపీచంద్ యాక్టింగ్, స్టైలిష్ ఇంటెన్స్ రెండిట్లో అదరగొడతారు. తన క్యారెక్టర్ లో హ్యూమర్ ఎలిమెంట్ వున్నాయి. కావ్యా థాపర్ లీడింగ్ లేడీ గా పరిచయమైయింది. మొత్తంమీద, ది జర్నీ ఆఫ్ విశ్వం అద్భుతమైన లోకేషన్స్, హైఆక్టేన్ యాక్షన్, హిలేరియస్ హ్యూమర్ తో ఆడియన్స్ ఆకట్టుకుంది.

# కియారా బర్త్ డే స్పెషల్ లుక్ 'గేమ్ ఛేంజర్'



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ మూవీ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' సాంగ్, వస్తోన్న అప్డేట్లతో గేమ్ ఛేంజర్‌పై మరింత హైప్ ఏర్పడింది. క్రిస్మస్ సందర్భంగా భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నారు. తాజాగా జూలై 31న కియారా అద్వానీ పుట్టినరోజు ఈ సందర్భంగా గేమ్ ఛేంజర్ నుంచి ఆమె లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. చూపు తిప్పకోవటం కష్టం అనేంతంగా కియారా గ్లామర్ లుక్ అభిమానులు, సినీ ప్రేక్షకులను కట్టి పడేస్తోంది. వినయ విధేయ రామ చిత్రంలో జోడీగా మెప్పించిన రామ్ చరణ్, కియారా అద్వానీ.. గేమ్ ఛేంజర్‌లో అలరించటానికి రెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్ స్క్రీన్‌పై చూడాలనే ఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది. రీసెంట్‌గానే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసేశారు. డైరెక్టర్ శంకర్ మిగిలిన చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలను అబ్బురపరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొందిస్తున్నారు.గేమ్ చేంజర్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ప్రముఖ ఆడియో కంపెనీ సారేగమ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సీ ప్రైజ్‌కి దక్కించుకుంది.

# 'మిస్టర్ బచ్చన్'లో తన క్యారెక్టర్‌కు తానే డబ్బింగ్ చెప్పిన భాగ్యశ్రీ



మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ మాస్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' ప్రేక్షకులని అల్టిమేట్ ఎంటర్ టైన్మెంట్ అందించడానికి రెడీగా ఉంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన పాటలు, షో రీల్, టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే డబ్బింగ్ ని కంప్లీట్ చేశారు. తన క్యారెక్టర్ కు సొంతంగా డబ్బింగ్ చెప్పారు. తెలుగు తన మాతృభాష కాకపోయినప్పటికీ కష్టపడి నేర్చుకొని తన పాత్రకు సొంతంగా డబ్బింగ్ చెప్పడం అందరినీ సర్ ప్రైజ్ చేసింది. ఆమె డెడికేషన్, ప్రొఫెషనలిజంను అందరూ ప్రశంసిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన సితార్, రెప్పల్ డప్పుల్ సాంగ్స్, టీజర్ లో తన బ్యూటీఫుల్ స్క్రీన్ ప్రజెన్స్ తో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేశారు భాగ్యశ్రీ. ఇప్పుడు ఎక్కడ చూసిన భాగ్యశ్రీ ఫోటోలే వైరల్ అవుతున్నాయి. ఆమెను టాలీవుడ్ అప్ కమింగ్ క్రేజీ హీరోయిన్ అంటున్నారు. భాగ్యశ్రీ పెర్ఫార్మెన్స్ ని బిగ్ స్క్రీన్ పై చూడటానికి ఆడియన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

# "బడ్డీ" సినిమా టికెట్ రేట్లు తగ్గించాం :హీరో అల్లు శిరీష్



అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "బడ్డీ". గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న "బడ్డీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "బడ్డీ" ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు శామ్ ఆంటోన్ మాట్లాడుతూ "బడ్డీ" సినిమా ఆగస్టు 2న థియేటర్స్ లోకి వస్తోంది. ఈ సినిమా రిలీజ్ కు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయి. మేము చేసే మూవీస్ కు మీడియా సపోర్ట్ ఎంత అవసరమో నాకు తెలుసు. మీ సపోర్ట్ మాకు కావాలి. నేను చేసిన ప్రతి మూవీ నిర్మాతను సంతృప్తి పరిచింది. "బడ్డీ" విషయంలో కూడా మా ప్రొడ్యూసర్ హ్యాపీగా ఉన్నారు. మా టీమ్ కూడా హ్యాపీగా ఉన్నారు. సినిమా సాధించబోయే సక్సెస్ తో పాటు నాకు ఇలా మా టీమ్ సంతోషంగా ఉండటమే కావాలి. "బడ్డీ"ని థియేటర్స్ లో చూస్తారని ఆశిస్తున్నా. అన్నారు. హీరో అల్లు శిరీష్ మాట్లాడుతూ "బడ్డీ" సినిమా రిలీజ్ ముందు వేసిన షోస్ కు అన్ని వర్గాల ఆడియెన్స్ నుంచి, పిల్లలు, పెద్దలు అందరి దగ్గర నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. మాస్ ఆడియెన్స్ కూడా మూవీని బాగా ఎంజాయ్ చేశారు. నేను ఇది ఎక్స్ పెక్ట్ చేయలేదు. నేను కూడా వారితో కలిసే సినిమా చూశాను. మేము ఏ ఏ సీన్స్ లో ఆడియెన్స్ బాగా ఎంజాయ్ చేస్తారని ఎక్స్ పెక్ట్ చేశామో ఆ సీన్స్ వారికి బాగా నచ్చుతున్నాయి. టికెట్ రేట్స్ ఎక్కువ ఉండటం వల్ల చాలా మంది సెకండ్ వీక్ థియేటర్స్ కు వెళ్తున్నారు. అందుకే "బడ్డీ" సినిమాకు సింగిల్ స్క్రీన్ 99, మల్టీప్లెక్స్ 125 రూపాయల టికెట్ రేట్స్ పెట్టాం. దాదాపు 200 మంది ఎగ్జిబిటర్స్ తో మాట్లాడి మా ప్రొడ్యూసర్ టికెట్ రేట్లు తగ్గించారు. అందుకు జ్ఞానవేల్ రాజా గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమాలో నేను సెకండ్ హీరో అనుకోవచ్చు. టెడ్డీ బేర్ ఫస్ట్ హీరో. తను చేసే యాక్షన్ సీన్స్ చాలా బాగుంటాయి. ఈ సినిమాలో నేను యాక్షన్ సీక్వెన్సులు ఎక్కువగా చేశా. యాక్షన్, కామెడీతో పాటు థ్రిల్లర్ ఎలిమెంట్స్ బాగుంటాయి. థ్రిల్లర్ ఎలిమెంట్స్ కు సరైన లాజిక్ కూడా ఉంటుంది. "బడ్డీ"లో టెడ్డీ బేర్ సినిమాలు బాగా చూస్తుంటంది. తను అందరు హీరోల ఫ్యాన్. అందుకే కొన్ని ఫేమస్ డైలాగ్స్ పెట్టాం. ఆగస్టు 2న థియేటర్స్ కు వెళ్లండి. "బడ్డీ" మీ అందరినీ బాగా ఎంటర్ టైన్ చేస్తుంది. అన్నారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.